18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 15 మార్చి 2025 | పేజీలు 13

# బ్రహ్మ గరుడోత్సవంపై శ్రీవారు

**భారీగా తరలివచ్చిన స్వామివారి ఇలవేల్పులు**

**మహా మంగళహారతి దర్శించుకుని పునీతులైన భక్తులు**

**తలనీలాలు సమర్పించి మొక్కలు తెరుచుకున్న భక్తులు**



కదిరి, మేజర్ న్యూస్ : శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి కదిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మ గరుడోత్సవం పై భక్తులకు తిరుమాడ వీధుల్లో దర్శనమిచ్చారు. శ్రీవారికి అలంకరణ, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించి అనంతరం గరుడోత్సవం పై స్వామివారు ఆశీనులై దర్శన భాగ్యం కల్పించారు. సందర్భంగా శ్రీవారిని భక్తులు దర్శించుకుని ముద్దులయ్యారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంట పోత్సవానికి స్వామివారిని తీసుకొచ్చారు. ఆచార్య రుత్వికులు బ్రహ్మ గరుడ వాహనంపై స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మ గలడు వాహనంపై ఉన్న శ్రీవారిని దర్శించిన భక్తులు.. ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా.. గోవిందా.. అంటూ మొక్కలు తీర్చుకున్నారు. పక్షం రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలను

మిగతా 4లో




## సమాచార చట్టానికి నిలువునా తూట్లు

- సబ్సిడీ విత్తనాలు ఇవ్వకున్నా ఇచ్చినట్టుగా రూ. కోట్లలో దోపిడీ
- ఆ సంవత్సరపు గ్రౌండ్ నెట్ బెంగాల్ గ్రామ్ టచ్ చేస్తే గోవిందా గోవిందా..
- ఆ అవినీతిని టచ్ చేయకుండా కులం కార్డుతో ఆ మంత్రికి మస్కా
- ఇది విత్తన ధృవీకరణ అథారిటీ అధికారుల అవినీతి

కథనం-2

# అవినీతితో అన్నదాతలను చంపేస్తున్నారు!

03

ఇందు లేదు అందు కలదు అన్న సందేహం వలదు. సగం మంది అధికార'పాలకులకు, ప్రజానీకానికి తెలియని రూ. కోట్లలో అవినీతి జరిగింది ఆ శాఖలో. ఆ శాఖ పేరు ఇప్పటికే మీకు తెలిసే ఉంటుంది. అదే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ అథారిటీ కార్యాలయం. అనంతపురం రెండు ఉమ్మడి జిల్లాలకు ఓ సీనియర్ విత్తన ధ్రువీకరణ అధికారి ఉన్నారు. ఈ కార్యాలయం ఎక్కడో కాదు సింగనమల నియోజకవర్గం, రెడ్డిపల్లి గ్రామం బుక్కరాయసముద్రం మండలం. కార్యాలయం చూడడానికి చక్కగా ఉంటుంది. గదుల్లోనూ ఏసీ అమర్చుకున్నారు. అయితే వీరు ప్రభుత్వ ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని నీరుగార్చి సొంతింటిలోనే తిన్నింటి వాసాలు లెక్క పెట్టారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా కోట్లలోనే అవినీతి అక్రమాలతో ఆ శాఖను గబ్బు గబ్బు చేశారు. ఇదే విషయం పైనే "నేటి దినపత్రిక సూర్య" మార్చి 8, 2025న ఆచార్య అంతా మిథ్య. నిజాయితీని తరిమేసి, అవినీతితో అలంకారప్రాయంగా ఆ కార్యాలయాన్ని మార్చేశారు అంటూ స్పష్టంగా తెలియజేశాము. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన మరింత సమాచారం మేరకు అందులోని లోగుట్టు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తుంది.

**అవినీతితో అన్నదాతలను చంపేస్తున్నారు!**

అది ఎంతో అత్యంత సేవా దృక్పథాన్ని కలిగి ఉండాల్సిన శాఖ. దేశానికి వెన్నెముక అన్నదాత అంటారు. అంతటి అన్నదాతను అక్రమ కాసుల కోసం వెన్ను విరుస్తుందట ఆ శాఖ. పొలంలో విత్తు నాటాలంటే ఆ విత్తనం మంచిదా కాదా సర్టిఫై చేసే అథారిటీ ఈ శాఖకు ఉంది. ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. అంతటి గురుతర బాధ్యత కలిగిన ఈ శాఖ నాసిరకం నాణ్యతలేని వాటిని సర్టిఫై చేసి పంపిణీ చేస్తుందంటే మీరు నమ్ముతారా ఇదే కాదు.




అనంతపురం, మేజర్ న్యూస్



## మీ వద్దనే కాదు మా వద్ద తుపాకులున్నాయి

**ఉత్సవాలకు వెళ్దాం రండి..**
**డీఎస్పీతో తోపుదుర్తి వాగ్వివాదం**

**దాదులూరు కేంద్రంగా మాజీ ఎమ్మెల్యే హల్చల్**

ధర్మవరం (కనగానపల్లి) మేజర్ న్యూస్: వైసీపీ నాయకులు ఇంకా తమదే అధికారం ఉందనుకున్నారేమో అనుమతి లేదని అడ్డుచెప్పిన పోలీసులపై తిరగబడి మీ వద్దనే కాదు మా వద్ద కూడా వెపన్స్ ఉన్నాయని వివాధాస్పద వ్యాఖ్యలు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశడ్డి చేసిన సంఘటన శుక్రవారం దాదులూరు. గ్రామసమీపంలో చోటు చేసుకుంది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు...రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశొడ్డి తన అనుచరులతో కలిసి రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి వెళ్తున్నాడు.

మిగతా 2లో

## ప్రతి గ్రామంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర జరగాలి..

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ఈ నెల 15 వ తేదీన ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన యాప్ నందు స్వచ్ఛంద్రా కార్యక్రమాల వివరాలను నమోదుచేయాలని కలెక్టర్ తహాశీల్దార్లకు సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, విక్రయాలను సైతం అరికట్టాలన్నారు. భూమిలో కుళ్లిపోయే పదార్థాలను మాత్రమే వినియోగించాలని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ఈనెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున

మిగతా 02

# కోచింగ్ లాలూ 'ఛీ'!!

- కమిషన్ కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చేలా అధికార" నిర్వాహకుల వ్యవహారం
- డీఎస్సీ కోచింగ్‌కి కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్లు ఎంపిక
- ఇది రూ.10 కోట్ల ప్రాజెక్టులో అవినీతి కొత్తకోణం
- జీఎస్టీ లేకున్నా ఆ కోచింగ్ సెంటర్లకు అధికారుల గ్రీన్ సిగ్నల్

మిగతా 2లో



వెంటనే కాదు చూస్తేనే అర్థమవుతుంది. ఎంత పెద్ద మోసం ఇది. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయం ఇది. ఆ కోచింగ్ సెంటర్ల వద్ద కమీషన్ కు లాలూచీపడ్డ ఆ అధికారులు రూ, లక్షల్లో వచ్చే కమీషన్ కోసం నిరుద్యోగుల జీవితాలతోనే చెలగాటమాడుతున్న ఉదంతం ఇది. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని వారికి పెద్దపీట వేసి, ఆ నిబంధనలను సడలించి మరీ జీఎస్టి లేకున్నా రూ. 10 కోట్ల ప్రాజెక్టుకు ఆ శాఖ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కనబడుతుంది. డీఎస్సీ కోచింగ్ సెంటర్లు సవాలక్ష ఉన్న పోలీస్ కోచింగ్ సెంటర్లను ఎంపిక చేయడం పై అన్ని వర్గాల నుండి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన ఆ వివరాలను "మేజర్ న్యూస్" ఇలా వెలుగులోకి..

అనంతపురం, మేజర్ న్యూస్







**కోచింగ్ డైరెక్టర్లతో అధికారుల లాలూఛీ**

డీఎస్సీ కోచింగ్ ఇవ్వడానికి నోటిఫికేషన్ ఇచ్చే ముందే నిబంధనలను కూడా ఇద్దరు కోచింగ్ డైరెక్టర్లతో అధికారులు కలిసి వారికి అనుగుణంగా రూల్స్ నిర్ణయించి వారినే ఎంపిక చేసేలా నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిసింది.అది కూడా పేరున్న, ప్రభుత్వాన్ని నిబంధనలు పాటించే డీఎస్సీ కోచింగ్ సెంటర్లను కాదని పోలీస్ కోచింగ్

## గుమ్మేపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



శింగనమల,మేజర్ న్యూస్ : గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు తమ పశువులకు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వై.రమేష్ రెడ్డి, సర్పంచ్ దేగల లలితమ్మ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి రైతులను కోరారు. శింగనమల మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. వ్యాధి సోకడం వల్ల పాల ఉత్పత్తి బాగా తగ్గి రైతుకు నష్టం కలుగుతుందన్నారు. పశువులు,జీవాల పెరుగుదల రేటు క్షీణిస్తుందని అన్నారు. గుమ్మేపల్లి గ్రామ పంచాయతీలో దాదాపు 170 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుమడి పశు వైద్యాధికారి డాక్టర్ మల్లిక,ఆంజనేయులు, గోపాలమిత్ర శేఖర్,టిడిపి నాయకులు బాలిరెడ్డి, దేగల కిరణ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి వాచ్ మెన్‌కు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని సుభాష్ రోడ్డు లో ఉన్న విష్ణు ప్రియ అపార్ట్మెంట్ సమీపంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రామదాసు అనే వాచ్ మెన్ కు తీవ్ర గాయాలయ్యాయి. అపార్ట్మెంట్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద పిల్లి మృతి చెందడంతో దానిని తీసేందుకు ప్రయత్నించాడు. ప్రమాదవశాత్తు విద్యుత్తిగా తగలడంతో అతని చేతికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన పనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతనికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి గ్రామంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర జరగాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయలు మార్కెట్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి, ప్రజలకు కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు.

## ఘనంగా శివుడి విగ్రహానికి పౌర్ణమి పూజలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్: గుంతకల్లు పట్టణంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రంగా భావించే కసాపురం రోడ్డులోని భవాని గుడి వెనుక కాలనీలో వెలసినటువంటి శివాలయానికి పౌర్ణమి సందర్భంగా శుక్రవారం విశ్వహిందూ పరిషత్ హిందువులు అందరు కలిసి ఆలయ అర్చకులు లోక్ నాథ్ శర్మా చేతుల మీదుగా శివుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగుల విగ్రహానికి కూడా ప్రత్యేక పూజలు చేశారు. శివుడి విగ్రహం వద్దకు కాలనీవాసులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయం వద్ద మార్మోగింది. అదేవిధంగా ఆలయం వద్ద ఉన్న రావి చెట్టు వద్ద పూజలు చేసి ప్రాంగణం కళకళలాడింది. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వద్దే రమేష్, బిజెపి పట్టణ కార్యదర్శి రాజు, విశ్వ హిందూ పరిషత్ మండల కార్యదర్శి బిందు, దుర్గా వాహిని సంయోజక్ ప్రమీల, దుర్గా వాహిని సహ సంయోజక్ అశ్విని, విశ్వహిందూ పరిషత్ సభ్యులు విశ్వనాథ్, బిజెపి మహిళా రాష్ట్ర కార్యదర్శి వనగుంది విజయలక్ష్మి, కడిమెల్ల మునిరాజు, వెంకట రాఘవేంద్ర, సింగంశెట్టి విశ్వనాథ్, విజయలక్ష్మి, సుందర్, కొలిమి వీరేష్, తిర్లోక్, గుజిరి వెంకటేష్, గుజరి సురేష్, బోయ వెంకటరాముడు, కురువ హరి, తలారి ఆనంద్, శివన్న, రామ్ బీమ్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు ఆలయం వద్ద తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మీ వద్దనే కాదు మా వద్ద తుపాకులున్నాయి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ గ్రామంలో జరుగుతున్న లక్ష్మీ నరసింహస్వామి వారికోత్సవ కార్యక్రమానికి హాజరెందుకు తన అనుచరులతో కలసి పలు వాహనాలలో అనంతపురం నుంచి బయలుదేరాడు. విషయం తెలుసుకున్న ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ వెంటనే దాదులూరు వద్ద అతని వాహనాలను ఆపారు. ఈ సందర్భంగా పోలేపల్లి గ్రామానికి మీరు ముందస్తుగా అనుమతి తీసుకోలేదని, ఆ మండలంలో ప్రస్తుతం ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా అక్కడ పర్యటిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల దృశ్య మీరు వెనక్కి వెళ్లాలంటూ మాజీ ఎమ్మెల్యేను పోలీసులు విజ్ఞప్తి చేశారు. దీంతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమనెందుకు అడ్డుకుంటున్నారంటూ, తాము పూజా కార్యక్రమాలకు వెళ్తున్నామని గొడవలకు కాదని పోలీసులను ప్రశ్నించారు. మండలంలో అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇద్దరూ ఒకటే మండలంలో పర్యటిస్తే శాంతిభద్రతలకు ఇబ్బందులకు తలెత్తుతాయని, అక్కడ ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత



వహిస్తారని పోలీసులు వివరిస్తుండగా మా వద్ద మనుషులు ఉన్నారు, తుపాకులు ఉన్నాయి. మీ వద్ద సిబ్బంది ఉంది, తుపాకులు ఉన్నాయి ఎందుకు రక్షణ కల్పించలేరని పోలీసులతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. నన్నెవరు అడ్డుకుంటారంటూ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు పోలేపల్లి గ్రామానికి ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించమని మరొక రోజు అనుమతి తీసుకుంటే ఆ గ్రామానికి పంపుతామని మాజీ ఎమ్మెల్యేను అక్కడినుండి వెనక్కి పంపించేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అడ్డుకుంటున్నారంటూ వైసిపి సోషల్ మీడియాలో అక్కడున్న అనుచరులు ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ ఎవరు వైసీపీ శ్రేణులు రాకపోవడంతో చేసేదేమీ లేక తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెనక్కి వెళ్లిపోయారు.

# కోచింగ్ లాలూ"ఛీ"!!

▸▸ మొదటి పేజీ తరువాయి







సెంటర్లను ఎంపిక చేయడంపై బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దేశంలో కోచింగ్ సెంటర్ అంటే జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకుని 18% పన్ను కడుతూ ఉండాలి, కానీ జీఎస్టీ రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ట్రస్ట్ సొసైటీ పేరుతో మినహాయింపు ఇచ్చేలా వారి కోసమే ఆ నిబంధనలు అనేలా రూపొందించుకోవడం విశేషం. ఆ కోచింగ్ సెంటర్ ను ప్రభుత్వం సెలెక్ట్ చేయాలంటే ఒక్కో సంవత్సరం రూ.40 లక్షల టర్న్ ఓవర్ ఉన్నట్లు డాక్యుమెంట్స్ అడిగారు కానీ ఈ డాక్యుమెంట్స్ బదులు ఆడిటర్ సంతకంతో అప్లికేషన్ యాక్సెస్ చేశారు. అంటే రూ. లక్షలకు జీఎస్టీ 18% పర్సెంట్ అనగా రూ.14 లక్షల రూ.40 వేలు కట్టిందాలి కానీ జీఎస్టీ రిజిస్ట్రేషన్ లేదు అని లెటర్ హెడ్ ఇవ్వగానే వారినే ఎంపిక చేశారు. అయితే ఈ కోచింగ్ సెంటర్లు ప్రభుత్వానికి పన్ను ఎగరేస్తున్న ఎంపిక చేయడమే ప్రస్తుతం దుమారం రేగుతోంది. దేశంలోనే 2021 నుండి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ఎస్సీ ఎస్టీ ఓబీసీ అభ్యర్థులకు 3500 విద్యార్థులకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఫ్రీ కోచింగ్ స్కాలర్షిప్ ఇస్తుంది. దీని ప్రకారం అభ్యర్థులే వారికి నచ్చిన కోచింగ్ సెంటర్లను వెళ్లి ఫీజు రిసిప్ట్ ఇస్తే అభ్యర్థి అకౌంట్ కు ఫీజు వస్తుంది. అలాగే ఎగ్జామ్ హాల్ టికెట్లు ఇస్తే స్కాలర్షిప్ మొత్తం జమ చేస్తారు.

### సంక్షేమ పథకంలో సంబంధిత అధికారులకు పంపకాలు..

ఇటీవల ప్రభుత్వం 26 జిల్లాల్లో బీసీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు తక్కువ ఖర్చులతో స్కాలర్షిప్ తో నాణ్యమైన కోచింగ్ ఇచ్చింది. అయితే ప్రస్తుతం ట్రెండు మార్చి డీఎస్సీ కోచింగ్ అర్హత లేని ప్రైవేట్ వారికి ఇవ్వడం పట్ల ప్రభుత్వం పునరాలోచించాలని పలువురు మేధావులు కోరుతున్నారు. మెరిట్ విద్యార్థులకు అన్యాయం కోచింగ్ కు అభ్యర్థులను ఎంపిక చేయడంలోనూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఆయా కోచింగ్ సెంటర్లు ముందుగానే ఇచ్చిన లిస్ట్ ఆధారంగా మెరిట్ విద్యార్థులకు అన్యాయం చేస్తూ ఎంపిక చేశారు. నోటిఫికేషన్లు ఎగ్జామ్ పెట్టి ప్రతిభవంతులకు కోచింగ్ ఇస్తామని ప్రకటించి ఇప్పుడిలా చేశారనీ పలువురు డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న బడుగు బలహీన నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఉదయం నుంచి అమ్మవారుకు కుంకుమార్చన, గంగపూజ గోపూజ తదితర ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా... మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మరియు పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, శీన, నందీశ్వర్ మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ముండ్ల కేశవ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళల ఈరమ్మ, బాలాజీ, ఫిరోజ్, సాహుల్, పాండు అనిల్, సునీల్ కళ్యాణ్, శీను, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి రూ.25,116 అందజేత

### అంకె రమేష్, కుమారి దంపతులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన. కీ. శే అంకె కిష్టప్ప, సంజమ్మ కుమారుడు అంకె రమేష్,కుమారి దంపతులు శుక్రవారం 25,116/- ఆలయ పూజారి మహేష్ స్వామికి నగదును విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా అంకే రమేష్ మాట్లాడుతూ.. శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నా కుమారుడైన అఖిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అఖిల్ చేతుల మీదుగా విరాళం అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, అనంతరం ఆలయ పూజారి మహేష్ స్వామి అఖిల్ పేరు మీద పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించి, శాలువాతో కుటుంబ సభ్యులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మహేష్ స్వామి, అంకెసంగప్ప, ఎంపీటీసీ భర్త రామాంజనేయులు, మల్లికార్జున, సజ్జల సుధాకర్ నాయుడు, ఆమిదల రాము, కుమ్మర శీన, తదితరులు పాల్గొన్నారు.



**ఫాల్గుణమాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం.**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

## అవినీతితో " అన్నదాతలను" చంపేస్తున్నారు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నుండి అందే సబ్సిడీ విత్తనాలు ఇవ్వకున్నా ఇచ్చినట్లుగా జరిగిన దోపిడీ మాటల్లో చెప్పలేం. పరిశోధన యూనివర్సి టీ నుండి తెచ్చిన ఆ మూల విత్తనాన్ని మూడు స్టేజులుగా విభజించి మంచి విత్తనాలను రైతులకు అందించాల్సి ఉంది. అక్కడే అసలు అవినీతి జరిగింది. ఒక స్టేజ్ అధికారి నుండి స్టేజ్ ల వారిగా పై అధికారుల వరకు తిలా పాపం తల పిడికెడు అన్నట్లుగా దేశానికి అన్నం పెట్టి అన్నదాతను ఉసురుమంటూ చనిపోయేలా చేస్తున్నారు.

### ఆ సమాచారపు తీగ లాగితే అధికారులందరికీ కటకటాలే

అసలు ఈ శాఖలో అవినీతి జరిగిందా లేదా అన్నది ఎవరికైనా తెలియాలంటే మొదట సమాచార హక్కు చట్టం కింద గడిచిన ఆరేళ్ల వరకు ఖరీఫ్ మరియు రబీ సీజన్లకు సంబంధించి డివిజన్లో వారీగా అన్ని జిల్లా కార్యాలయాలను మరి ముఖ్యంగా అనంతపురం, కడప ఒంగోలు కర్నూలు నంద్యాలకు సంబంధించిన ఆ చిన్న సమాచారం అదే అదే గ్రౌండ్ నెట్, బెంగాల్ గ్రామ్ లకు సంబంధించి రిజిస్ట్రేషన్ వివరములు, గ్రోవర్ లిస్ట్ లతో సహా అన్ని కంపెనీల వివరాలు మొత్తం వాటికి సంబంధించిన సోర్సు, బిల్లుల వివరాలను తెలుసుకుంటే ఎవరికైనా కళ్ళు బైర్లు కమ్మాల్సిందే. అవినీతి ఆ స్థాయిలో జరిగింది ఆ ప్రభుత్వ విభాగంలో. ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే. ఎంతోమంది ఈ విషయం తెలియక అన్నదాతలు తమకు జరిగిన అన్యా యాన్ని తమ ఉసురు పోసుకున్న ఆ ప్రభుత్వ శాఖకు ముచ్చెమటలు పట్టించాలని ఆర్టిఐతో ఎంతోమంది సమాచారం కోరారు. అయితే ఆ సమాచారం వారికి ఎప్పటికీ ఇవ్వరు ఇవ్వదల్చుకోరు. ఎందుకంటే ఇక్కడ ఒక స్థాయిలో కాదు ఒక అధికారికి మించి మరొక అధికారి ఇలా కొందరు ఎవరికి వారే అవినీతితో ఆ శాఖలో సునామీని తలపించారు. ఇలా కొద్దికొద్దిగా ఆ ప్రభుత్వ శాఖకు సంబంధించిన సమాచారం "మేజర్ న్యూస్ "కు అందుతుంది. ఆ వివరాలన్నింటినీ దశలవారీగా పాఠకులకు ఉన్నతంగా రాష్ట్రస్థాయిలో అధికార పాలకులకు మేజర్ న్యూస్ తెలియజేసే ప్రయత్నం చేస్తుంది.

## కన్నుల పండువగా భంభం బాబా ఉరుసు

### మారుమ్రోగిన భంభం నామం

### వేల పూర్ణ కుంభాలతో స్వాగతం పలికిన భక్తులు





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీ సద్గురు భంభం బాబా ఆరాధన కార్యక్రమాలు శుక్రవారం కన్నుల పండుగ జరిగాయి. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భంభం ఆరాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శ్రీ భంభం బాబా కబీర్ కిరణ్ స్వామి రాక సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఉదయం 10 గంటలకు వేలాది పూర్ణ కుంభాలతో అనేక రకాల భక్తి సంకీర్తనలతో వేలాది మంది భక్తులు భంభం బాబా కబీర్ కిరణ్ స్వామి వారికి అపూర్వ స్వగతం పలికారు. స్థానిక భంభం బాబా ఆశ్రమం నుండి బ్యాంక్ సర్కిల్ వైయస్సార్, సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, మార్కెట్ మీదుగా భారీ ర్యాలీతో స్వామివారిని తీసుకుని వచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేలాదిమంది భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. భంభం బాబా భక్తి మండలి ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్రమానికి విచ్చేయుచున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫన్నీ విభజన ద్వారా భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. అనేక ప్రాంతాల నుండి రావాల్సిన భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని రాత్రిళ్ళు నిద్రచేసి స్వామివారిని దర్శించుకున్నారు. భంభం భక్తి మండలి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో తాగునీరు మజ్జిగ లడ్డు ప్రసాదాన్ని అందింపజేశారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి భంభం బాబా ఆశ్రమం వరకు రెండు కిలోమీటర్లు రోడ్డుకి ఇరువైపులా మిరమిట్లు గొలిపే రంగులతో విద్యుత్ దీపాలను అందంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వందల లైట్ లైట్ వెలుతురులో ఆరాధన ఉత్సవాలు నిర్వహించారు. స్వామి వారి ర్యాలీ జరుగుతున్న సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కుందుర్పిఎస్ఐ నగేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ నుండి సత్యసాయి వాటర్ ట్యాంక్ మీదుగా ట్రాఫిక్ ను మళ్ళించి ఇబ్బంది లేకుండా చూశారు. ఆరాధన సందర్భంగా వేలాదిమంది భక్తులతో కిటకిటలాడుతున్న హైస్కూల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## మహిళ సంరక్షణ కార్యదర్శి నర్మద...
# తీవ్ర అనారోగ్యంతో మృతి

### మృతురాలు నర్మదకు నివాళులర్పించిన మండల సచివాలయ మహిళ సంరక్షణ కార్యదర్శులు



మహిళా సంరక్షణ కార్యదర్శి నర్మద ( ఫైల్ ఫోటో )

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** మండలంలోని పెద్ద కౌకుంట్ల రెండో సచివాలయంలో మహిళ సంరక్షణ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న నర్మద ( 34) తీవ్రమైన అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. బంధువులు, సహచర ఉద్యోగినులు సమాచారం మేరకు వివరాలు గత కొన్ని నెలలుగా మహిళ సంరక్షణ కార్యదర్శి నర్మద అంతు చిక్కని వ్యాధితో తీవ్ర మైన అనారోగ్యానికి గురైంది. గత కొంతకాలంగా మృతురాలి భర్త రాకేష్, బంధువులు ఆమెకు బెంగళూరు కేంద్రంగా ఖరీదైన వైద్యం చేయించారు. ఆమెను తీవ్రమైన జ్వరం, తలనొప్పి, తదితర సమస్యలు వేధించడంతో తీవ్ర అస్వస్థకు గురి అయ్యారు. డాక్టర్లు సైతం ఆమెకు సోకిన వ్యాధిని నిర్ధారించ లేకపోయారని సమాచారం. చివరిగా అంతు చిక్కని లూపస్ వ్యాధి ఆమెను వేధిస్తున్నట్లు డాక్టర్లు నిర్ధారణకు రావడంతో, భర్త రాకేష్ నర్మదను బతికించుకునేందుకు ఖరీదైన ఇంజక్షన్ల తో వైద్యం చేయించారు. వ్యాధి తీవ్రం కావడంతో నర్మద మృత్యువు ఒడికి చేరారు. మృతురాలు నర్మదకు ఐదేళ్ల కుమారుడు, తొమ్మిదేళ్ల కూతురు ఉన్నారు. చిన్నారులను వదిలి వెళ్లిపోతివా అని భర్త, బంధువులు రోధించిన తీరును జీర్ణించుకోలేని మహిళలు, సచివాలయ ఉద్యోగులు బోరున విలపించారు. నర్మద మృతి సమాచారం తెలుసుకున్న మండల సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు పద్మావతి, లక్ష్మి, ఉమా, పుష్పావతి, రామాంజి నమ్మ, వన్నమ్మ, అనిత, ప్రవీణ, శైలజ, వరలక్ష్మి, రాజేశ్వరి, పక్రుణ్ణి, అపర్ణ సహచర ఉద్యోగులు మృతురాలి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు నర్మద ఆత్మకు శాంతిని ప్రసాదించాలని, ఆమె కుటుంబ సభ్యులకు మనో ధైర్యం నింపాలని దేవుణ్ణి కోరుతున్నట్లు తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం...

### ఆకస్మిక తనిఖీ చేసిన ఉపసంచాలకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉరవకొండ డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచా లకులు డాక్టర్ జి వెంకటేష్ బెలుగుప్ప మండలంలో జాతీ య వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న గాలుకుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని వీరాంజనేయ కొట్టాల గ్రామం నందు శుక్రవారం అకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయమే టీకాల కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి పశువుకు గుర్తింపు సంఖ్యను కలిగిన చెవిపోగులు తప్పకుండా వేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పశు బీమా పథకం అందుబాటులో ఉంది, కనుక అర్హత కలిగిన పశువులకు భీమా చేయించుకోవాలని రైతులకు సూచించారు. పశు వైద్య సిబ్బంది కూడా ఈ విషయాన్ని ప్రతి రైతుకు తెలియజేసి ఎక్కువ పశువులు, గొర్రెలు మరియు మేకలు బీమా చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ పశు సంవర్ధక సహాయకుల ఎర్రి స్వామి, బంధుక రవితేజ, రవికుమార్ పాల్గొన్నారు.

## గుంతకల్లులో రిత్వీక టాటా వారి మూడవ షోరూం ప్రారంభం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రిత్వీక టాటా వారి మూడవ షోరూంను ఆ కంపెనీ ప్రతినిధులు సిబ్బంది శుక్రవారం గుంతకల్లులో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ కంపెనీ సిఈఓ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఇంతకుముందు గుంతకల్లులో ప్రారంభించినటువంటి రిత్వీక టాటా రెండు షో షోరూములు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని, అదేవిధంగా ఇప్పుడు నూతనంగా ప్రారంభించిన ఈ షోరూం కూడా కొనసాగుతుందని అన్నారు. షోరూమ్ తో పాటు కొత్త టియాగో కారుని కూడా లాంచ్ చేశారు. ఇందులో భాగాలు కొత్త డిజైన్లతో డిజైన్ చేయబడి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ వేరియంట్ లో టాటా టియాగో, పెట్రోల్, సిఎన్జి, ఈఅర్ లో లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా 17.76 సీఎం టచ్ స్క్రీన్, ఆర్ 15 డ్యులో టోన్, క్రూయిజ్ కంట్రోల్స్, టిపిఎంఎస్ అన్ని రంగులలో లభిస్తుందని, 1.2 రివోట్రాన్ ఇంజన్, ఆటో హెడ్లంప్స్ లాంటి ఎన్నో కొత్త డిజైన్ తో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు షణ్ముఖ, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తాండలో హోలీ పండుగ వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో బెలుగుప్ప తాండ గ్రామంలో గిరిజన గ్రామ ప్రజలు ఘనంగా హోలీ పండుగ శుక్రవారం జరుపుకున్నారు. శుక్రవారం తాండ గ్రామంలో యువకులు, యువతిలు, మహిళలు రంగులు కలిపిన నీటిని ఒకరు పైఒకరు చెల్లుకుంటూ హోలీ పండగను, ప్రేమ, ఐక్యత సంతోషాన్ని విస్తరించేలా, ఆనందం, ఐక్యత, శాంతితో ఒకరినొకరు రంగులు పూసుకుంటూ పండగను వైభవంగా జరుపుకున్నారు.

## ప్రభుత్వ నిధుల దుర్వినియోగం పై విచారణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎన్ టి ఆర్ సర్కిల్ సమీపంలో గల ఎపి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ ప్రభుత్వ నిధులు లక్షల్లో దుర్వినియోగం చేసిన వాటిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నేల 18న జిల్లా విద్యాశాఖ ఆధికారులు విచారణ చేపడుతున్నట్లు సీనియర్ సిటిజన్ రమేష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా స్థానిక రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ విజయలత హెడ్ మాస్టర్ గత రెండు సంవత్సరాలు గా రూముకు ఎయిర్ కండీషన్ మిషను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకొని అనధికారింగా లక్షల్లో ప్రభుత్వ సొమ్ముతో బిల్లులు కట్టి ప్రభుత్వ సొమ్మ దర్వినియోగం చేశారని సిటిజన్ రైట్ ప్రొడక్షన్ ద్వారా రమేష్ రెడ్డి ప్రజావేదిక తో పాటు కోర్టు కు ఫిర్యాదు చేయడంతో జిల్లా ఆధికారులు విచారణ చేస్తున్న ట్లు తెలిపారు. విచారణ అనంతరం దుర్వినియోగం అయినా ప్రభుత్వ సోమ్ము ను ప్రిన్సిపాల్ చెల్లించే విదంగా చర్యలు తీసుకొవాలన్నారు. అంతేకాకుడ ఎపి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల నందు సుమారు 500 మంది చదువుతున్న నిరుపేద విద్యార్థులనులు పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు స్థానికంగా ఉంటు విధులు నిర్వహించాలని నిబంధనలు. కాగా ప్రిన్సిపాల్ స్టాఫ్ నర్సు కలసి అనంతపురంలో ఉంటు ఆధివారం సెలవు దినాల్లో విద్యార్థునలకు అందబాటులో లెకపోవడంతో విద్యార్థినులు పర్యవేక్షణ లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు విధులు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ పై ఆధికారులు చర్యలు తీసుకొవాలని తెలిపారు.

## ప్రజల రక్షణ ఆస్తి రక్షణ బాధ్యత పోలీసులదే

### కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజల రక్షణ ఆస్తిరక్షణలో పోలీసులదే కీలకమని వైసిపి మండల కన్వీనర్ పార్టీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. సొల్లాపురం గ్రామం నందు దేవాలయం డబ్బులు ఇంటిలో దొంగతనం అయినందుకు వారిని వెంటనే పట్టుకుని అరెస్టు చేసి వారి వద్ద డబ్బులు రికవరీ చేసి దేవాలయానికి చెందిన పెద్దలకు డబ్బులు ఆప్పిగించినందుకు కనేకల్ మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగ మధుకి వారి సిబ్బందికి కనెకల్లు రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మరెంపల్లి మారెన్నా కృతజ్ఞతలు తెలియజేసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో రామాంజనేయులు దేవాలయం డబ్బులు ఇంటిలో ఉన్నది పసిగట్టిన దొంగలు మార్చి మూడవ తేదీన రాత్రి సమయంలో దొంగలించారు. ఈ దొంగతనాన్ని జిల్లా ఎస్పీ రాయదుర్గం సీఐ కనేకల్ ఎస్సై నాగమధు చాలెంజిగా తీసుకొని వారంలోపే దొంగలను పట్టుకుని 12.5 లక్షల నగదు రికవరు చేసి దేవాలయ సభ్యులకు అప్పగించారన్నారు. పోలీసులు ఎంత చాకచక్యంగా ఇలా ప్రజల సొమ్మును రికవరీ చేసి ఇచ్చినందుకు పోలీసులపై ప్రజలకు మరింత నమ్మకం చేకూరింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, కన్వీనర్ బాటిల్ బ్రహ్మానందరెడ్డి, హాల్లి నాగరాజు, ఆది సద్గురు, ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, శర్మాస్, శీనా, తదితరులు పాల్గొన్నారు.



## తాడిపత్రి ప్రాంతంలో ముడి సరుకులతో పరిశ్రమల స్థాపన

**- వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ప్రాంతంలోముడి సరుకులు బట్టి పరిశ్రమల స్థాపన జరుగుతుంది అని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి టిసి భరత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని జెసి నివాసంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డితో సమావేశం అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇండస్ట్రీ పరిశీలిస్తే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటికే ఆజాద్ గ్రూప్, సోలార్ ప్రాజెక్టు క్లియర్ కావడం జరిగింది అన్నారు. ఎ ప్రాంతంలో అయినా ముడిసరుకు బట్టి పరిశ్రమలు స్థాపించడానికి అవకాశం ఉంటుందన్నారు. మన ప్రాంతంలో అనుకూలంగా మైనింగ్ ఎక్కువ ఉండడం వల్ల దాల్మియా సిమెంట్ కర్మాగారం ఏర్పాటు కు పరిశ్రమ ప్రతినిధుల తో చర్చించడం జరిగిందన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో రాష్ట్రవ్యాప్తంగా గత 9 నెలల్లో లక్షల కోట్లు పెట్టుబడులు రావడం చంద్రబాబు నాయకత్వం లోనే సాధ్యమన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే లక్ష్యంతో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చెప్పిన 20 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు.

**విందులో పాల్గొన్న మంత్రి టీజీ భరత్**

జేసీ నివాసంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు పాల్గొన్నారు.విందు అనంతరం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డితో సమావేశమై తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధిపై చర్చించారు.

## జనసేన అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో అనంతలో వేడుకలు..

**జయ కేతనం శుభ సందర్భంగా కేక్ కట్ చేసిన జన సైనికులు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** జన సేన పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరిం చుకొని పిఠాపురంలో జయకేతనం సభ నిర్వహిస్తున్న సంద ర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్, జయకేతనం సభ అనంతపురంపార్లమెంట్ సమన్వయకర్త టి సి వరుణ్ ఆధ్వర్యంలో అనంత జిల్లా కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ వద్ద అనంత ప్రజల మధ్య జనసేన నాయకులు ఇమామ్ హుస్సేన్, అంగడి చలపతి, మహేష్, కిరణ్, ఆకుల అశోక్, శేషాద్రి, మేదర వెంకటేష్, నౌషాద్, హరి వంశీ, వినయ్ వంశి వర్ధన్ తదితరులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో కమిషనర్ సబ్బి శివరామకృష్ణ




**తాడిపత్రి మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులు నివారించేందుకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపడుతున్నట్లు కమిషనర్ సబ్బి శివరామకృష్ణ అన్నారు. పట్టణ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో శుక్ర వారం సీజనల్ వ్యాధులు, దోమలను నివారించేందుకు వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి శు భ్రతతో పాటు, చుట్టూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్,ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వెల్డన్ టీసి వరుణ్..

**అనంత అభిమానుల కోసం భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు...**

**బారులు తీరి జనసేన విజయకేతన సభ వీక్షించిన ప్రజలు...**

**జై జనసేన.. జై జై పవన్ కళ్యాణ్.. టీసి వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన పార్టీ అధిష్టానం తనకు ఏ బాధ్యతలు అప్పగించిన సమర్థవంతంగా నిర్వర్తించే జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ జనసేన పార్టీ ఆవిర్భావ సభ అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్తగా విస్తృత ఏర్పాట్లు చేసి వెల్డన్ వరుణ్ అని కొనియాడబడుతున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పిఠాపురంలో నిర్వహించిన జనసేన విజయ కేతనం సభను ప్రత్యక్షంగా వీక్షించలేని అనంత అభిమానుల కోసం అనంత పురం సప్తగిరి సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. మంచి సౌండ్ సిస్టంతో భారీ ఎల్ఈడి స్క్రీన్ లపై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని వీక్షించిన అనంత అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. తూటాల్లాంటి మాటలు వింటూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఏం చేయబోతున్నామో వివరించిన అభివృద్ధి ప్రణాళిక, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధిని కరతాళధ్వనులతో స్వాగతించారు. జై జనసేన... జై జై పవన్ కళ్యాణ్.. టిసి వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున చేసిన నినాదాలు మార్మోగాయి. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమామ్ హుస్సేన్, మహేష్, అశోక్, కిరణ్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నా అజెండా అనంతపురం అభివృద్ధి మాత్రమే..

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎవరెవరో ఏవేవో మాట్లాడుతున్నారు.. నేను అవన్నీ పట్టించుకోను**

**40ఏళ్ల నుంచి వారు చేయలేని పనులు నేను చేసి చూపిస్తా**

**అనంతపురం నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా మారుస్తా**

**అర్బన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**7మందికి 9లక్షల 50వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** శిలాఫలకాల విషయంలో ఓ నేత చేసిన వ్యాఖ్యలకు.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎవరెవరో ఏవేవో మాట్లాడుతున్నారని.. నేను అవన్నీ పట్టించుకోనని.. నా అజెండా అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. 40 ఏళ్ల నుంచి వారు చేయలేని పనులు నేను చేసి చూపిస్తానంటూ దగ్గుపాటి వ్యాఖ్యానించారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 7మందికి 9లక్షల 50వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఇప్పటివరకు 78 లక్షల రూపాయలు సీఎంఆర్ కింద సాయం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తామిచ్చిన హామీల్లో మొదటి ఐదు సంతకాలు కీలకమైన వాటిపై చేసినట్టు వివరించారు. పింఛన్ల పెంపు, 16 వేలకు పైగా వరకు డీఎస్సీ పోస్టులు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి ఉన్నాయని చెప్పారు. పట్టణాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంద న్నారు. అసెంబ్లీలో తనకు రెండుసార్లు మాట్లాడే అవకాశం వచ్చిందని.. నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న డంపింగ్ యార్డ్, ప్రొడక్షన్ వాల్స్, అం డర్ గ్రౌండ్ డ్రైనేజీ గురించి మాట్లాడినట్లు వివరించారు. అక్టోబర్ రెండు లోపు డంపింగ్ యార్డ్ ను క్లియర్ చేసి చూపిస్తామన్నారు. 88 కోట్లతో మరువవంక, నడిమివంక ప్రొటెక్షన్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలో మంజూరవుతుందని.. ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. గత 15ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ ఏడు నెలల్లోనే చేసి చూపిస్తున్నామన్నారు. రుద్రంపేట రోడ్డు పదేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని.. తాను వచ్చిన ఆరు నెలల్లోనే రోడ్డు వేసినట్లు చెప్పారు. 40 కోట్లతో నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. అనంతపురం నగరాన్ని గతంలో పాలించిన నాయకులు 40 ఏళ్లుగా చేయని వాటిని నేను చేసి చూపిస్తానన్నారు. అనంతపురం నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా మార్చడమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ స్థలాలు, ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామని.. ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకొని పార్కులు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుబాటి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాన్, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, టీడీపి నాయకులు డాక్టర్ హరి, మహిళా నాయకురాలు శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ గరుడోత్సవం పై శ్రీవారు

▸▸ మొదటి పేజీ తరువాయి

దేవ దేవతలు తిలకిస్తారని ప్రతీతి. బ్రహ్మ గరుడోత్సవం రోజు (కదిరి పౌర్ణమ) అని, స్వామి వారి ఇలవేల్పులు ఉపవాసం ఉంటూ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం జరిగింది. బ్రహ్మ గరుడోత్సవానికి గోల్లాపురం తిమ్మయ్య బేరిపుటక పాపయ్య బ్రదర్స్, కుటాగుళ్ళ బేరి వర్తకులు ఉభయ దారులకు వివరించారు. బ్రహ్మ గరుడ వాహనంపై ఉన్న శ్రీవారిని తూర్పు రాజగోపురం కిందకు అర్చకులు తీసుకురాగా స్వామివారిని కనులారా వీక్షించిన భక్తులు తనివి తీర పునీతులయ్యారు. తూర్పు రాజగోపురం కింద స్వామి వారికి మహా మంగళ హారతి ఇవ్వగా.. వేలాది మంది భక్తులు హారతిని మొక్కుకొని గోవిందా.. గోవిందా.. అంటూ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. కళ్ళు పిరమిడ్లు కొలిపే విద్యుత్ దీప కాంతుల మధ్య బ్రహ్మ గరుడ వాహనంపై ఉన్న స్వామివారు భక్తులకు కనిపించి చేశారు. తిరుమాడ వీధుల్లో స్వామి వారు విహరిస్తుండగా ముందు భాగంలో భక్తులు భజనలు చేస్తూ ముందుకు సాగారు. ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొ న్నారు. కదిరి ప్రాంతం నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు ఇలవేల్పులు అధిక సంఖ్యలో తరలిరాగా ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారి







బ్రహ్మోత్సవాలలో కళ్యాణోత్సవం తర్వాత బ్రహ్మ గరుడోత్సవం కు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవడం జరిగింది. కదిరి పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి , ఎస్ఐలు పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చేపట్టారు.

**తలనీలాలు సమర్పణకు పోటెత్తిన స్వామి వారి ఇలవేల్పులు**

శ్రీవారి బ్రహ్మోత్సవాలలో బ్రహ్మ గరుడోత్సవానికి విశిష్టత ప్రాధాన్యత ఉంది. కదిరి పౌర్ణమి గా స్వామి వారి కాపులు భావించి, ఉపవాసం తో వేల్పులు మొక్కలు తీర్చుకోవడం జరుగుతుంది. అందులో భాగం గానే స్వామి వారి కాపులు ఆలయానికి చేరుకుని కళ్యాణ కట్టలు తలనీలాలు సమర్ప ణకు వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. ఇల వేల్పులు మొక్కలు చేర్చుకొని స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది.

## ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా అన్నదానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా అనంతపురం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో కమలా నగర్ లోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రోగి నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర అత్యంత కీలకమని వారు తెలియజేశారు. కోవిడ్ సమయంలో ల్యాబ్ టెక్నీషియన్లు అందించిన సేవలు ఎనలేనివని వారు కొని ఆడారు. ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్స్ నాగేంద్ర, ధీరజ్, రామ్మోహన్ రెడ్డి, ప్రసాద్ స్వామి, దామోదర్, చంద్రన్న, ధనుంజయ, నాగరాజు, శ్రీనివాసులు, మనోజ్, మనోహర్, రామాంజి, భరత్, రాజేంద్ర, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం..



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల పట్టణంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 12వ తేదీ నుండి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ పంచామృతాభిషేకం రుద్రాభిషేకం ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలతో వేదమంత్రాలతో రథోత్సవంలో కూర్చో పెట్టారు. అనంతరం రథోత్సవ ఉత్సవాలకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తుల నడుమ బొరుగులను అరటి పండ్లను రథంపై చెల్లుతూ స్వామివారి నామ స్మరణను స్మరిస్తూ.. రథాన్ని లాగారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### – హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని. కొడిగేపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద శుక్రవారం రథోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ శుభ కార్యక్రమానికి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. తొలుతగా ఆలయ అర్చకులు , శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానించారు. అనంతరం ఆయన అర్చకులతో స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.. తదనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, శ్రీనివాస్, పంచాయతీ నాయకులు, ఆలయ అర్చకులు, భక్తాదులు పాల్గొన్నారు.

## ఎస్వీ కళాశాలలో ఘనంగా పైడే



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో మాథెమాటిక్స్ విభాగం ఆధ్వరంలో శుక్రవారం ఘనంగా పైడే దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య హాజరైన కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ పై యొక్క స్థిరమైన విలువను మొదట సిరక్యూస్‌కు చెందిన గణిత శాస్త్రవేత్త ఆర్కిమెడిస్ లెక్కిచారని, 1737లో, లియోన్‌హార్డ్ ఆయిలర్ పై చిహ్నాన్ని ఉపయోగించారని అందువల్ల ఇది శాస్త్రీయ సమాజంలో ఆమోదించబడిందని తెలిపారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మదినం సందర్భంగా పైడేని జరుపుకుంటారని తెలిపారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి .ప్రసాద్ , మాథెమాటిక్స్ కన్వీనర్ సి .రవి కుమార్ ,అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్,ఎం.శివతేజ ,యస్ .నజ్మాబేగం, జి.గురుప్రసాద్ ,ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు సంకేతాలు లేవ్..

### – ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు?



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని 342 జాతీయ ప్రధాన రహదారి నాగానంద స్వామి ఆశ్రమం వద్ద గల మూడు కూడలి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కూడలిలో ఎలాంటి రోడ్డు సంకేతాలు లేకుండా ఉండడంతో ప్రధాన రహదారికి వెళ్లే వాహనాలకు వాహన నియంత్రికలు ఏర్పాటు చేశారు కానీ సంకేతాలు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు . రోడ్డు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు అని వాహనదారులు వాపోతున్నారు దీనిపై సంబంధిత అధికారులు రోడ్డు సంకేతాలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

### ప్రభుత్వ ఆశయాలకు తూట్లు..

## మొక్కు బడిగా స్వచ్ఛ ఆంధ్ర..స్వచ్ఛ దివస్..!

### – అపరిశుభ్రతకు నిలయంగా ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాలు..





శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం శింగనమల మండలంలో అధికారులు మొక్కుబడిగా కొనసాగిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.దీంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు అధికారులే తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ఆదేశాలను సైతం కొంతమంది అధికారులు పెడచెవిన పెడుతున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ తో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే ప్రయత్నం చేయవచ్చని ప్రభుత్వం సంకల్పిస్తోంది. అయితే కొంతమంది అధికారులు తమ కార్యాలయాలలో వారి సీటును వదిలి పక్కకు వెళ్ళడం లేదు.అసలు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం తమకు పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంతో వ్యర్థాల సరైన నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 10 కార్యక్రమాలను ప్లాన్ చేసింది.ప్రభుత్వ సంకల్పం మంచిదైన అమలు చేయవల్సిన అధికారులు ఆ కార్యక్రమంను తూ తూ మంత్రంగా కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ లక్ష్యంతోనే ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' నిర్వహించాలని ప్రణాళిక వేసింది.గత నెలలో శింగనమల మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అధికారులు ఫ్లెక్సి పట్టుకుని ఫోటోలు దిగి 10నిమిషాలలో నమః అనిపించి వెళ్ళిపోయారనే విమర్శలు వస్తున్నాయి. అసలు విషయానికి వస్తే శింగనమల మండల కేంద్రంలోని ఐకెపి,ఎంఈఓ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ,శ్రీ దోన రామేశ్వరం రైతు గోడాన్ సమీపంలో, ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా,ఎంపీపీ గెస్ట్ హౌస్ సమీపంలోనూ, బీసీ హాస్టల్ ఎదురుగాను హౌసింగ్ కార్యాలయం సమీపంలో ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో చెత్తచెదారంతో నిండి కంపచెట్లు పెరిగాయి.దీంతో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వాటి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతకు నిలయంగా మారుతున్నాయి . కార్యాలయాల చుట్టూ కంపచెట్లు, చెత్త,చెదారంతో నిండి చాలా అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.ఈ ప్రదేశాలు అధ్వానంగా వుండటంతో ఇక్కడ కొంతమంది బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు.అసలు అక్కడ శుభ్రం చేసేవారే కరువయ్యారని చెప్పవచ్చును.మండల అధికారుల వుండే కార్యాలయాల చుట్టే ఈ పరిస్థితి నెలకొని వుందంటే ఇక మిగతా ప్రదేశాలు ఎలాగా వుంటాయో మనము అర్థం చేసుకోవచ్చును. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి శింగనమల మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిజంగా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆర్డిటి పాఠశాలలను పునరుద్ధరించి పేద విద్యార్థులకు విద్యను అందించండి

### – ఆర్‌డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్ ఫెర్రర్ కు ఎమ్మార్పీఎస్ నాయకుల విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో మూతపడిన ఆర్డిటి పాఠశాలలను పునరుద్ధరించి గ్రామీణ పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత అక్కులప్ప మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు విద్య అందిందంటే కేవలం ఆర్డిటి స్థాపించిన పాఠశాలల వల్లననేని తెలిపారు. ఆ పాఠశాలలో చదివిన ఎంతోమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు నేడు మంచి ఉద్యోగాలు చేస్తూ వారి సొంత ఊర్లకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ పరిస్థితులలో ఆర్డిటి పాఠశాలలను జిల్లాలో పునః ప్రారంభించి పేద విద్యార్థులకు విద్యాదానం చేయాలని ఆయన మంచు ఫెర్రర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్ అనుమన్న ,లక్ష్మీనారాయణ, ఎక్స్ ఎంపిటిసి ఈశ్వరయ్య ,రవి పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల హాస్టల్ వద్ద పారుతున్న మురుగునీరు

### – పట్టించుకోని అధికార యంత్రాంగం – ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న పీజీ మెడికల్ కళాశాల హాస్టల్ వద్ద మురుగునీరు పారి రోత రోతగా మారింది. గత రెండు రోజుల నుంచి మురికి నీరు పారుతున్న అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి చలనం లేదు. సాధారణంగా వైద్యుల వద్దకు వెళితే రోగులకు వారు సూచనలు చేసే ప్రధానమైన సూచన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంతో జాగ్రత్తగా చెబుతారు. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉంటున్న పీజీ మెడికల్ హాస్టల్ వద్ద మురుగునీరు ఏరులై పారుతున్న కనీసం అధికార యంత్రాంగం వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. చెప్పేందుకే నీతులు అంటూ రోగులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత జాగ్రత్తలతో ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాల్సిన వందల సంఖ్యలో ఉన్న అధికారులు వాటిపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితిలో కొనసాగుతున్న అధికారులలో మాత్రం ఏ మాత్రం చలనం రావడం లేదు. ఉన్న అధికారులు తమ కార్యాలయాన్ని వదిలి రావడం లేదంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. చుట్టపు చూపుగా పర్యవేక్షణ నిర్వహించిన ఆచరణలో మాత్రం ఎలాంటి ఉపయోగం ఉండడం లేదంటూ విమర్శిస్తున్నారు. వైద్యులు వైద్యాధికారులు కేవలం తమ ఎదుటివారికి నీతులు చెప్పడం కోసం మాత్రమే పరిశుభ్రత వాతావరణం మొక్కలు అంటూ చెబుతుంటారే తప్ప వారు మాత్రం ఎలాంటి నిబంధనలను పాటించారని మురుగునీరు పారుతున్న తమ పరిధిలో అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉన్న వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోరంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగంలో మార్పులు వచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉండకూడదు

**దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్**
**క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి**
**వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమంలో**
**ఎమ్మెల్యే పరిటాల సునీత**
**ఈ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో వినికిడి లోపం ఉన్న విద్యార్థులు ఉండకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కేంద్రంలో దీన్ దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రెండవ రోజు వినికిడి యంత్రాలను ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులు రెండవ రోజు కొనసాగాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో లోపం ఉన్న వారికి వినికిడి మిషన్లను అందించారు. 2వ రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీన దయాల్ శ్రవణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లో 26 క్యాంపులు నిర్వహించారని, 27వ క్యాంప్ రామగిరిలో ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన ప్రాంతంలో పేదలు వినికిడి లోపం ఉన్నా.. ఎంతో ఖర్చు చేసి యంత్రాలు తెచ్చుకునే శక్తి లేక అలాగే ఉండిపోతున్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు దీని వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే మిషన్లు అందించడం అభినందనీయమన్నారు. ఈ మిషన్లను వినికిడి శక్తిని బట్టి ఇచ్చి ఉంటారని.. దీనిని వృథాగా పడేయవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ఎన్డీఏ కార్యాలయం వద్ద ఘనంగా హెూలీ వేడుకలు

**హెూలీ పండుగ మన సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది**
**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారం నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రంగుల పండుగ సందర్భంగా ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, హెూలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. ఇది స్నేహభావం, ఐక్యత, సామరస్యానికి ప్రతీక. నేటి వేడుకలు ప్రజలందరిలో సాన్నిహిత్యాన్ని పెంపొందించేలా సాగాయి అని అన్నారు. అలాగే, ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం రంగులు చల్లుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు హెూలీ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఆనందోత్సవాల మధ్య రంగురంగుల అరవిందులతో సాగిన ఈ వేడుకలు ప్రజలకు మధురానుభూతులు మిగిల్చాయన్నారు. ఈ వేడుకలు మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాస్, అంగజాల రాజు, కుంచపు నరప్ప, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య, సాకే ఓబ్లేస్, తాడిమర్రి పోతలయ్య, కుంచపు రవి, స్థానిక ప్రముఖులు, బీజేపీ కార్యకర్తలు, యువత, అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఇంటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం..

**అదనపు నిధులతో మరింత ఊరట**

**-ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం రూరల్ మండలంలో పేదలకు ఇంటి కలను నేటి ప్రభుత్వం నిజం చేస్తుందని, అదనపు నిధులతో మరింత ఊరట కలుగుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం మండలపరిధిలో మొత్తం 367 మంది లబ్దిదారులు ఉండగా, ఎస్సీ 76మంది, ఎస్టి 24మంది, బిసి 267మంది లబ్దిదారులుగా గుర్తించబడిందన్నారు. మార్చి నెల 15 నుంచి 23 వరకు, ఏఈ హౌసింగ్ అండ్ ఇంజనీరింగ్ సిబ్బంది, సచివాలయ అధికారులు ఇంటింటికీ తిరిగి తనిఖీలు చేసి, అర్హులైన లబ్దిదారుల ఇంటి ఫోటోలు తీసి, నిర్మాణ స్థితిని నమోదు చేయడం జరుగుతుందన్నారు. అర్హతల ఆధారంగా మార్చి 20వ తేదీన మొదటి ఎఫ్ టి ఓ విడుదల చేసి నిధులు అందజేయనున్నారు అని తెలిపారు. కావున లబ్దిదారులందరూ తమ కుల ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ అండ్ ఇన్కమ్ సర్టిఫికెట్లు, "మీ సేవ"లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చినా ధర్మవరం తహసీల్దార్ కార్యాలయం 7 రోజుల్లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఈ హౌసింగ్ అండ్ దేర్ స్టాఫ్ ధర్మవరం సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా జరిగిన హెూలీ పండుగ వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని శారద నగర్ చంద్రబాబు నగర్ కాలనీ యందు ఘనంగా హెూలీ పండుగను జరుపుకున్నారు. ఈ హెూలీ పండుగలో రాము నాయక్, తిరుపాల్ నాయక్, సీనా నాయక్, రంగనాయక్, సోమల నాయక్, ఎస్బిఐ గోపాల్ నాయక్, రామదాసు నాయక్, గనే నాయక్ తదితర వారి ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, కుటుంబ సభ్యులు హెూలీ పండుగలు జరుపుకున్నారు.

## 15 నుండి ఒంటి పూట బడులు ప్రారంభం

**-ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్**





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణము, రూరల్ పరిధిలో ఉండే ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఒంటి పూట బడులు (మార్నింగ్ స్కూల్) ఉదయం 7:45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలను నిర్వహించాలని తెలిపారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తగిన సూచనలు, సలహాలు తప్పక ఇవ్వాలని తెలిపారు. పాఠశాల అయిపోయిన తర్వాత ఎటువంటి అదనపు తరగతులు నిర్వహించరాదని వారు తెలిపారు. అలా నిర్వహిస్తే ఆ పాఠశాల హెడ్మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోబడునని వారు తెలిపారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా ఒంటిపూట బడులను తప్పక అమలు చేయాలని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులకు సర్కులర్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఎండ అధికంగా ఉన్నందున, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## నేటి నుంచి నియోజకవర్గంలో మంత్రి పర్యటన



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ శనివారం నుంచి రెండు రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మొదటిరోజు శనివారం ఉదయం 08:30 నుండి 09 30 గంటల వరకు ధర్మవరం కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్, మున్సిపల్ కార్మికులతో పరస్పర చర్చ కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:30 నిమిషాలకు ముదిగుబ్బ మండలం మలకవేముల హంద్రీనీవా కాలవలోని లైనింగ్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు బత్తలపల్లిలో కొత్తగా నిర్మించినటువంటి బిసి హాస్టల్ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పర్యటించనున్నారు . మధ్యాహ్నం 3:00 నుండి 4: 00 గంటల వరకు బిజెపి కుటుంబ సభ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొంటారు.
సాయంత్రం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు ధర్మవరంలోని పురవీధులను సందర్శిస్తారనీ మంత్రి కార్యాలయ ఇన్చార్జి పేర్కొన్నారు.

## జాతివైరం మరిచి కుక్క. పిల్లి మధ్య అసాధారణ బంధం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** సాధారణంగా శత్రువులుగా భావించే కుక్క మరియు పిల్లి మధ్య ఒక అద్భుతమైన స్నేహం వికసించింది. ఈ అసాధారణ సంఘటన స్థానిక నివాసితులను ఆశ్చర్యపరిచింది. ఈ జంతువులు ఒకదానికొకటి దగ్గరగా మెలుగుతూ, ఆడుకుంటూ, ఒకదానికొకటి తోడుగా ఉంటున్నాయి. వాటి మధ్య ఉన్న అనుబంధం చూసిన స్థానికులు ఆశ్చర్యపోయారు. ఈ అసాధారణ స్నేహం జంతువుల మధ్య ప్రేమ, స్నేహం మరియు సామరస్యం యొక్క శక్తిని తెలియజేస్తుంది.

## అబ్దుల్ కలాం ఆదర్శాలతో ముందుకు సాగాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక విగ్గాన్ పాఠశాలలో శుక్రవారం సరస్వతి పూజ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణవేణి మల్లికార్జున ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ పూజకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఆంజనేయులు నాయక్, మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షుడు సిసి హరిదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసి హరి మాట్లాడుతు ప్రతి విద్యార్థికి పదవ తరగతి పరిక్షే జీవీత మోదటి పరీక్ష అని, ఈ పరీక్షకు భయపడకుండా ధైర్యంతో ముందడుగు వేయాలని, ఈ పరీక్ష లో ఉత్తీర్ణత సాధిస్తే జీవితాన్ని గెలిచినట్టే అన్నారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, హెడ్మాస్టర్ కృష్ణవేణి, గట్ట మహేంద్ర, రంగన్న గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి నాడు జిల్లా స్థాయి ఎడ్ల బండ్ల పోటీలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని కరావులపల్లి తాండ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి, శివుని విగ్రహం, సీతారాముల దేవాలయం వద్ద గత 20 సంవత్సరాలుగా జరుగుతున్న శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జరిగే ప్రత్యేక వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయిలో ఎడ్ల బండ్ల పోటీల కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త సునీత శంకర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కరావులపల్లి తండాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో శంకర్ లాల్ నాయక్ తో పాటు గంపల రమణారెడ్డి, పాలే జయరాం నాయక్, రాజేష్ నాయక్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, చింత రామచంద్రారెడ్డి, వాసు నాయక్, రవి నాయక్, వెంకట శివారెడ్డి, కన్నా రెడ్డి, ముసలి రెడ్డి, ఖాజాపురం నారాయణస్వామి, చింతా భాస్కర్ రెడ్డి, టీచర్ శివయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సునీత శంకర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 న జరగబోవు ఎడ్లబండ్ల పోటీల కార్యక్రమాలకు శ్రీరామనవమి వేడుకలకు పెద్ద ఎత్తున భక్తాదులు ప్రజలు ఎడ్లబండ్ల పోటీ దారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా రూ.70 వేలు, మూడవ బహుమతిగా రూ.50వేలు నాలుగవ బహుమతిగా రూ.40 వేలు ప్రోత్సాహకరంగా అందజేయనున్నట్లు తెలిపారు. 2 వేల రూపాయలు ఎంట్రీ ఫీజు 5 వ తేదీ లోపు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగినాయన చెరువు సర్పంచ్ ఆంజనేయులు, శంకర్ రెడ్డి, శంకర్ నాయక్, గంగాధర్ నాయక్, బూచేపల్లి నాగభూషణ, గోవింద్ రెడ్డి, పెడబల్లి శ్రీనివాస్ నాయక్, మల్లికార్జున, విశ్వనాథ నాయక్, లాయర్ సత్య నాయక్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల, జూనియర్ ఇంటర్‌కు దరఖాస్తు స్వీకరణ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2025 –26 విద్యా సంవత్సరం ఇంటర్ ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపీసీ ,బైపీసీ ,ఎంఈసి, సిఇసి, గ్రూపుల నందు ఉచిత విద్య పొందుగోరు ,విద్యార్థులు దరఖాస్తులు వేసుకోవాలని బోధన ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని, ఈనెల 17 నుండి మే 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవొచ్చునని, దరఖాస్తు రుసుము ఓసి ,బీసీలు మరియు ఈడబ్ల్యూఎస్ కు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు 150 రూపాయలు, ఏదేని ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణతై ఉండాలని తెలిపారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు : ఎంఈఓలు



లేపాక్షి,మేజర్ న్యూస్ : ఈనెల 17వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లు నాగరాజు నాయక్, కుల్లాయప్ప లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం సమావేశ భవనంలో ఉపాధ్యాయులతో పరీక్షల నిర్వహణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈనెల 17 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయని, ఏపీ ఆర్ ఎస్ లేపాక్షి పరీక్షా కేంద్రంలో 275 మంది, ఎన్ ఎస్ ఆర్ జి పి పిఓ హెచ్ఎస్ లేపాక్షి పరీక్ష కేంద్రం నందు 240 మంది విద్యార్థులు, జి జె సి లేపాక్షి పరీక్ష కేంద్రం నందు 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. మతం 725 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి పరీక్షా కేంద్రంలో బెంచ్ లు ఏర్పాటు చేసినట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో శుక్రవారం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుక్కపట్నం జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జెండావిష్కరణ చేశారు అనంతరం తేరు కూడలి నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ జనసేన పార్టీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు అధికారాన్ని శాసించే స్థాయికి జనసేన పార్టీ నిలిపిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి మరియు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన




పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ లో సిపిఐ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్ర సిపిఐ పిలుపు మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. 32 మంది బలిదానాలతో నిర్మించిన ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. బడ్జెట్లో 11,400 కోట్ల కేటాయించి తాత్కాలికంగా ఉపశమనం కలిగిస్తున్నారని విమర్శించారు.విశాఖ ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించకుండా నష్టాల ఊబిలోకి నెట్టారన్నారు.పోక్సో కంపెనీకి, ఆర్థిక అరాచకవాది అదానీ సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నాని విమర్శించారు. ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రభుత్వం రంగంలో ఉండాలని కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావడానికి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు.

## ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ డే వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సత్య జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. జనార్ధన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి నాగేంద్ర నాయక్ హాజరై.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను సిబ్బంది పూలమాల, దృశ్యాలవలు కప్పి తో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కదిరి ఎన్జీవో ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి దేవ్లానాయక్, సూప ర్వైజర్ మహబూబ్ బాషా, శశిధర్, సిబ్బంది శంకర, నరేంద్ర, శారద, బాలకృష్ణారెడ్డి, శిరీష, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ సుందర్, యూ పి ఎస్ సి ఎల్ టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా ప్రభంజనం..

### – ప్రజల కోసమే జనసేన స్థాపన – లేపాక్షి జనసేన అధ్యక్షుడు ఈడిగ బాలాజీ



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల వ్యాప్తంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజా సమస్యలపై ఎనలేని పోరాటం చేస్తూ నేడు ప్రజా సంక్షేమాన్ని ప్రతి గ్రామానికి అందజేస్తున్న జనసేన పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అని మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఈడిగ బాలాజీ అన్నారు. రాష్ట్ర భద్ర తలో ఓ బుల్లెట్ ప్రూఫ్ గా నిలిచాడని ఆయన కొనియాడారు. శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని లేపాక్షి బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేకును కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు నినాదాలు చేస్తూ పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్ర లోనే నీతి నిజాయితీ ప్రజల పట్ల భద్రతా భావం కలిగిన నాయకుడు అన్నారు. కోట్ల రూపాయల సంపాదించే చేతులు ఉన్న ప్రజల చేతికి ప్రభుత్వం ద్వారా పని ఇచ్చి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆశయం ఉన్న నాయకుడని దేశ చరిత్ర రాజకీయాలలోనే ఆయన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని మూర్తి పల్లి, నిజాం వల్లి కాలనీ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను, కదిరి ఏరియా ఆసుపత్రిని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం, డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర నాయక్ లు తనిఖీ చేశారు. ఆయా హెల్త్ సెంటర్ నందు సిబ్బంది పనితీరు, రికార్డులు నిర్వహణ, రోగులకు కల్పిస్తున్న వైద్య సేవలపై ఆరా తీయడంతో పాటు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కదిరి ఏరియా ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్, లేబర్ వార్డ్ తనకి చేపట్టడం జరిగింది. ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల డి ఎం హెచ్ ఓ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. అనంతరం పట్టణంలోని శిల్ప ఆసుపత్రి తనిఖీ చేసి, ఆసుపత్రి నందు నార్మల్ డెలివరీ లు చేయాలని సూచించారు. అవసరమైతేనే సిజేరియన్ చేయాలని ఆదేశించారు స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో ఓఆర్ఎస్ కార్నర్ తాగునీటి వసతి. కల్పించాలని సూచించారు. ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ హుస్సేన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వక్క, అరటి తోటకు నిప్పు..



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని హెచ్. డి. గ్రామం బడగొడ్డి మల్లప్పకు చెందిన, వక్క,టెంకాయ, అరటి తోటకు రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టి తగులబెట్టారు. హెచ్. డి. హ ల్లి గ్రామం పొలం సర్వేనెంబర్ 249 –4లో 2.54 ఎకరాలు, సర్వేనెంబర్250 –1 లో 1.00 ఎకరా మొత్తం 3.54 ఎకరాల భూమి కలదని ఇందులో వక్క చెట్లు, టెంకాయ చెట్లు, అరటి తోటను పి.బ్యాడిగెర గ్రామానికి చెందిన బడగొడ్డి మల్లప్ప ప్రాణంగా పెంచుకున్నాడు. పక్కనున్న పొలంలోని ఎండు గడ్డికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అగ్గిపెట్టడంతో తన తోటకు నిప్పు రాసుకుని కాలిపో యిన వక్క చెట్లు,టెంకాయ చెట్లు, అరటి చెట్లను చూసి రైతు కంట తడి పెట్టాడు. ఈ సందర్భంగా వక్క చెట్లకు నీటిని అందించడానికి పరచిన డ్రిప్పు పైపు వైర్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో సుమారు రూ.10 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

## ఎమ్మెల్యే శ్రావణికి కృతజతలు తెలిపిన తాండా వాసులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగల గుడ్డం తాండా గ్రామ పంచాయతీలో గత మూడు సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర త్రాగు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి నీటి సమస్యను తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా సంబంధిత అధికారులతో చర్చించి కొత్త బోరు వేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులు నాగలగుడ్డం తాండా గ్రామంలోని దేవుళ్ళ చెరువులో కొత్త బోరు వేయడం జరిగింది. మూడు ఇంచుల నీళ్లు పడడంతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి సంబంధిత అధికారులకు నాగలగుడం తాండా గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని నిరసన



కదిరి టౌన్, మేజర్ న్యూస్: విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ ఆపాలని, విశాఖ కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ వద్దు.. విశాఖ ఉక్క కు సొంత గనులు కేటాయించాలి ఉక్కు పరిశ్రమను ప్రభుత్వం నిర్వహించాలి, ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకర ణ చేయమని చెప్ప కుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం కూటం ప్రభుత్వమైన కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు జిల్లా ఉపాధ్య క్షులు జివిల్ నరసిం హులు, జిల్లా కార్యదర్శి లక్ష్మీనా రాయణ, సిఐటియు పట్టణ నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్, బాబ్జాన్, శివప్రసాద్, ఫక్రుద్దీన్, ఫాజిల్, రఫిక్, గంగప్ప పాల్గొన్నారు.

## నీలకంఠాపురం ఆలయంలో వైభవంగా పౌర్ణమి వేడుకలు..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కదిరి పౌర్ణమి పండుగ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ పంచామృత అభిషేకం అలంకారంతో పాటు కదిరి పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు అనంతరం నీలకంఠాపురం పురవీధుల్లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి ప్రకారోత్సవం నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు మహా మంగళ హారతి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ దైవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి, దంపతులు, మరియు వారి కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు భక్తాదులు పాల్గొన్నారు.

# గిరిజనులతో కలిసి హెూలీ వేడుకల్లో ఎమ్మెల్యే

**– గంగంపల్లి తాండాలో సీసీ రోడ్ల పరిశీలన, వీధి లైట్ల ప్రారంభం – గిరిజన మహిళల సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన ఎమ్మెల్యే సునీత**

చెన్నేకొత్తపల్లి ,మేజర్ న్యూస్ : గిరిజన అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి తండాలో 50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె పరిశీలించారు. ముందుగా హెూలీ రోజున ఎమ్మెల్యే సునీత గ్రామానికి రావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్లు పరిశీలించి.. పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. ఆ తర్వాత తండాలోని వీధుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వీధి దీపాలను ప్రారంభించారు. హెూలీ పండుగ కావడంతో గిరిజన మహిళలతో కలసి వారి సంప్రదాయ దుస్తులు ధరించి





సంబరాల్లో పాల్గొన్నారు. హెూలీ రోజు మా గ్రామానికి వెలుగులు వచ్చాయని ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక.. గిరిజన తాండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు. గిరిజనులకు అన్ని విధాలుగా ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. హెూలీ రోజు ఇలా వారి సాంప్రదాయాలతో పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# 3 దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపేలా అడుగులు వేశారు

**– ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపిన రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** గత 3దశాబ్దాలుగా డంపింగ్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సమయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శాశ్వత పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేశారని రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ సమస్యను ప్రస్తావించడంపై నేడు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను టిడిపి కార్యాలయంలో కలిసి రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్టోబర్ 2 లోపల డంపింగ్ యార్డ్ ని క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాజివ్ కాలని వాసులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మరోవైపు యార్డును అక్కడి నుంచి నగరానికి దూరంగా తరలించేందుకు స్థలం కేటాయించాలని వారు



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కోరారు. ఖచ్చితంగా డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి తరలిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి హామీ ఇచ్చారు. దీనిపై రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ సమస్యతో వేలాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అయితే ఎవరు దీనికి పరిష్కారం చూపలేదన్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డంపింగ్ తరలిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో కూడా ఈ సమస్యను ప్రస్తావించడంతో పాటు శాశ్వత పరిష్కారానికి అడుగులు పడ్డాయన్నారు. డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యేకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు డాక్టర్ హరి, దాదాపీర్, శోభ, సాదిక్, బాబు, ధనమూర్తి, మహబూబ్, నారాయణస్వామి, శివ, రమణ, రహీమ్, సావిత్రమ్మ, డిష్ గోపాల్ రాజీవ్ కాలని పంచాయితి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాద్రి పౌర్ణమిని పురస్కరించుకొని నింకంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో నింకంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఖాద్రి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి ఇలవేల్పు భక్తులు ఖాద్రి పౌర్ణమి ఒక్క పొద్దులు పండగ పురస్కరించుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోవిందా గోవిందా అని నామస్మరణతో స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మాడెనహళ్లిలో సైబర్ నేరాలపై గ్రామసభ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : బాధ్యత గల ప్రతి ఒక్క పౌరుడు సైబర్ క్రైమ్ పై ( సాంకేతికత)పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాడెనహళ్లి పంచాయతీలో గ్రామసభ నిర్వహించి , పలు విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కర్మాగారాల యాజమాన్యం, గ్రామస్తుల సహకారంతో నూతన సీసీ కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు శిరస్రానం ధరించాలని, ద్విచక్ర వాహనంపై మద్యం మత్తులో మునుగరాదన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. వ్యక్తిగత కక్షలు కార్పన్యాలకు చోటు ఇవ్వకుండా సమాజంలో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆలయ పునఃనిర్మాణానికి సర్పంచ్ విరాళం

తలుపుల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భట్రేపల్లి గ్రామం లో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం, శివాలయం పునః నిర్మాణం కోసం మదుగు తండా గ్రామానికి చెందిన దేవేంద్ర



నాయక్, కుమారి భాయి (సర్పంచ్) 50 వేలు విరాళం అందించారు. గతంలో ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సాయం చేస్తామని చెప్పడం జరిగిందని అందులో భాగంగానే శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేసినట్లు వారు తెలిపారు.

## చీనీతోటకు నిప్పు పెట్టిన దుండగులు...

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఎస్సీ కాలనీకి చెందిన పర్లగొల్ల (ఎట్టి) ముత్యాలప్పకు చెందిన చీనీ తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు.దీంతో 4.5 ఎకరాలలో చీనీతోటలోని దాదాపు 80 చీనీ చెట్లకు పైగా కాలిపోయాయి.చెట్లతో పాటు డ్రిప్ పరికరాలు పైపులు కాలి బూడిదయ్యాయి.గత 5 సంవత్సరంల నుండి కన్నబిడ్డల వలే సంరక్షించుకుంటే ఇలా నష్టం జరిగిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 3లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని కాపుకు వచ్చిన చీనీ చెట్లు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు ముత్యాలప్ప మాట్లాడుతూ తమతోటకు నిప్పు పెట్టడంతో తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు,ప్రభుత్వానికి విన్నవించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## నేడు శేష వాహనంపై ఖాద్రీశుడు

కదిరి, మేజర్ న్యూస్ :ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో నేడు (శనివారం రాత్రి) శేష వాహనంపై ఖాద్రీశుడు దర్శనమివ్వనున్నారు. ఉదయం తిరు వీధుల్లో మంటపోత్సవం నిర్వహించడం జరుగుతుంది. శ్రీవారికి వివిధ రకాల ప్రత్యేకంగా తెప్పించిన పుష్పాలతో అలంకరించి శేష వాహనంపై



తిరు వీధుల్లో విహరించను న్నారు. శేష వాహనంపై ఉన్న స్వామి వారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయి అని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన యాదాళం శంకర్ నారాయణ శెట్టి , ఆయన కుమారులు యాదాళం శ్రీనివాసులు, యాదాళం బాలాజీ శెట్టి వ్యవహరించనున్నారు.

## అలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శన

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా సాగుతు న్నాయి. ప్రతిరోజు రాత్రి స్వామివారు ఉత్సవం



పై భక్తులకు దర్శనం ఇస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనం కోసం వస్తున్న భక్తులు ఆలయంలో సేద తీరుతున్నారు. ఆలయంలో చిన్నారుల నృత్య ప్రదర్శన, సాసవల చిన్నమ్మ కథ ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు కాలక్షేపంగా మారుతున్నాయి. సందర్భంగా ని న్నారులు చేసిన ప్రదర్శన కార్యక్రమం భక్తులను ముగ్ధులను చేసింది.

# ప్లంబర్స్ యూనియన్లు భగ్గుమన్న విభేదాలు

**-ఎవరి ఒరిజినల్ ఎవరు డూప్లికేటో తెలుసుకుందాం రండి**
**-ప్లంబర్స్ భూమంతా మీ జాగీర్ అనుకున్నారా?**
**-మీరు నిజాయితీపరులైతే ప్లాట్ల గోల్మాల్ పై విచారణకు సిద్ధమా**
**-తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వ్యతిరేకవర్గం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ప్లంబర్ యూనియన్ లో విభేదాలు బగ్గుమన్నాయి. తోటి యూనియన్ లోని ప్లంబర్స్ ను పక్కనపెట్టి డబ్బుల కోసం తమ కేటాయించిన ప్లాట్లను తమ కుటుంబ సభ్యుల పేరిట తీసుకోవడమే కాకుండా మిగిలిన ప్లాట్లను సైతం ఇష్టారాజ్యంగా అమ్ముకొని అక్రమాలకు పాల్పడ్డారంటూ కమిటీలోని ముగ్గురు వ్యక్తులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శు క్రవారం ప్లంబర్స్ యూనియన్ లోని వ్యతిరేక వర్గం అంతా ఏకమై తమకు జరిగిన అన్యాయంపై తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఈ సందర్భంగా వ్యతిరేక వర్గ నాయకులు గోవిందరాజులు, భాష , ఆ భూమి యజమాని నారాయణస్వామి లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ప్లంబర్ యూనియన్ లో నాయకులమని చెప్పుకుంటున్న సురేంద్ర, రాజు, లతీప్ లు తోటి ప్లంబర్స్ ను చిత్రహింసలు కురిచేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. రోజూ కష్టపడితే గాని కడుపు నిండని మాలాంటి పేద ప్లంబర్ నుంచి లక్షలాది రూపాయలు డబ్బులు డిమాండ్ చేయడంతో మా వల్ల కాదు అన్నందుకు యూనియన్ నుంచి తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇస్తే చాలు ప్లంబర్స్ కాకపోయినా పట్టాలు యదేచ్ఛగా అమ్మేసుకుని అసలైన అర్హులకు మొండి చేయి చూపారని వారు విలపించారు. యూనియన్ తరపున మేమంతా కోర్టుకు వెళ్లామని కేసు కోర్టులో ఉండడంవల్ల అప్పటినుంచి మౌనంగా ఉంటే ఆ యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులు లోపాయికారి ఒప్పందాన్ని కుదుర్చుకొని తమకే తెలియకుండా ఆ స్థలాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని దాదాపు 40 ప్లాట్లు తమ బంధువులు స్నేహితులు తమ కింద పనిచేసే వారికే కాకుండా సహకరించిన కొందరు రాజకీయ నాయకులు సైతం పట్టాలిచ్చారని వారూ విమర్శించారు. అలా ఎవరు పడితే వారికి ఇవ్వడానికి మీ సొంత జాగీర్ కాదని వారు ప్రశ్నించారు. మీరు నిజాయితీపరులైతే పట్టాల పంపిణీలో ఎవరెవరికి ఇచ్చారు విచారణకు సిద్ధమా అంటూ వారు ఛాలెంజ్ విసిరారు. ఆ పట్టాలు పొందిన వారిలో ఎవరు ఒరిజినల్ లో ఎవరు డూప్లికేటో తేల్చుకుందామంటూ సవాలు విసిరారు . ఎవరు నిజమైన ప్లంబరో ఫీల్డ్ లోకి వెళ్లి పనిచేస్తే తెలుస్తుందని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం 76 ప్లాట్లు మంజూరు చేస్తే అందులో నిజమైన వారు 20 మందికి మించి లేరని మిగతావన్నీ ఎలా అడ్డదారి వెళ్ళాయో పట్టణ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఇప్పటికైనా మీ అవినీతి బాగోతం బయటకు పడక ముందే మీరు బినామీ పేర్లతో దోచుకున్న పట్టాలను వెంటనే వెనక్కి ఇవ్వాలని లేదంటే తాము క్షేత్రస్థాయిలోకి రావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

## ప్లంబర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవం






**ధర్మవరం మేజర్ న్యూస్:**ధర్మవరం పట్టణంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్లంబర్ యూనియన్ నూతన కమిటీ ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎర్రమ శెట్టి రమణ, అధ్యక్షులు గా గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి గా లక్ష్మీనారాయణ (కాలనీ), ఆర్గనైజింగ్ కార్యదర్శి గా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, తాజ్, నాగేంద్ర, మన్సూర్, రామసుబ్బయ్య, సహాయ కార్యదర్శులుగా శివయ్య, చిన్న, మస్తాన్, సురేంద్ర, కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఇమాం సాబ్, బాలయ్య, దిలీప్ కుమార్, కాశి, ఆంజనే యులు, శివయ్య, లోకేష్, మధు, శ్రీకాంత్, చంద్రశేఖర్, నూరుద్దీన్, రామాంజనేయులు, సుబ్బయ్య, ద్వారక కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు గోవిందరాజులు, లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా ఇటీవల ప్లాట్లు కేటాయింపులు అసలైన అసలైన అర్హులకు అందలేదన్నారు. వీటి పైన అధికారులకు, ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా సిపిఐ నాయకుల సహకారంతో కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## లా అండ్ ఆర్డర్ గురించి

## మాట్లాడితే నిరాధార ఆరోపణ చేయడం తగదు

**-రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** లాండ్ ఆర్డర్ గురించి ఇస్తే మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తనపై నిరాదరణ ఆరోపణలు చేయడం తగదని కనగానపల్లి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవత ఉత్సవాల సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామంలో హాజరైన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఎటువంటి అనుమతి లేకుండా వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోలేపల్లి వెళు తుండగా దాదులూరు వద్ద నిలిపివేసి వెనక్కి వెళ్లాలని డిఎస్పి తో పాటు సిఐ,ఎస్ఐలు సూచించారు. వారి మధ్య వాదపువాదాలు చోటు చేసుకోగా దానికి ఎస్ఐ సుధాకర్ యాదవ్ పై మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్సై ఎమ్మెల్యే పదవి కోసం పరిటాల సునీత వద్ద ఊడిగం చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిని ప్రతిగా ఎస్సై తనదైన శైలిలో ఎక్స్ ద్వారా బదులిచ్చారు. ఎమ్మెల్యే పదవి పోటీ చేయాలంటే నాలుగు సంవత్సరాలు పైబడి ఉందని తా ను రామగిరి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎక్కడ లాండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా నిష్పక్షపాతంగా చట్టబద్ధంగా వివరిస్తున్నారు . రాజకీయాలతో నాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి తుపాకులతో సమస్యలు పరిష్కరించుకోవచ్చని మాట్లాడడం బాధాకరమన్నారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే పార్టీల కాతీతంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో గొడవలు తలపెట్టడం ప్రజలు రెచ్చగొట్టడం సరైన కాదన్నారు. అన్నింటికీ తుపాకులతో సమాధానం చెప్పలేమని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా అనుమతి కోరితే తగిన నిర్ణయం తీసుకోవడానికి వీలవుతుంది అన్నారు. అలా కాకుండా ఉన్నపలంగా గ్రామస్తులను రెచ్చగొట్టడం వాటిని వక్రీకరించి మాట్లాడటం సరైన చర్య కాదన్నారు. రామగిరి లో ఎలాంటి రాజకీయ ప్రభావం లేకుండా పోలీస్ శాఖ పూర్తిగా నిబద్ధతతో పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు.

## పదో తరగతి

# పరీక్షలకు సర్వం సిద్ధం

**మండల విద్యాశాఖ అధికారులు కే జాన్ రెడ్డప్ప, కే గోపాల్**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి రాసేటటువంటి విద్యార్థులకు ఐదు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు కే. జాన్ రెడ్డప్ప, కే గోపాల్ లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్, మరియు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఏ బి సెంటర్లు శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ పాఠశాలలను కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గోరంట్ల మండల వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 1170మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. అలాగే పైన తెలిపిన ఐదు పరీక్ష కేంద్రాలకు 67మందిని ఇన్విజిలేటర్ గా మరియు ప్రతి సెంటర్కు చీఫ్ సూపరింటిండేంట్ డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గదికి లైట్లు ఫ్యాన్లు మరియు ఫర్నిచర్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి సెంటర్లో కూడా తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. వైద్య అవసరాల నిమిత్తం పారామెడికల్ స్టాఫ్ ను కూడా నియమించడం జరిగిందన్నారు. అలాగే పోలీసువారి సహాయ సహకారాలతో పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు అవుతుందన్నారు. అలాగే మండల వ్యాప్తంగా పరీక్ష జరిగే సమయాలలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని జిరాక్స్ సెంటర్ల దుకాణాలకు నోటీసులు పంపడం జరిగిందన్నారు. కనుక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

## ఘనంగా పౌర్ణమి గరుడసేవ..

**ఆలయ ఈవో వెంకటేశులు,**
**ఆలయ అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సాయంత్రం పౌర్ణమి గరుడసేవ వేడుకలను ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్హక్కు కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, దాతలు, భక్తదుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించే విధంగా పట్టణములోని ఈ ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ గరుడ సేవలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ లక్ష్మిచెన్నకేశవ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూల అలంకరణతో అలంకరించి గరుడ వాహనములో ఆశీస్సులు చేశారు. అనంతరం దాతలైన నాగరత్నమ్మ, చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, అఖిల, శ్రీలక్ష్మి, ఆదిత్య, అనూష, అద్వైత్ ల పేరిటన ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం చైర్మన్, ఆలయఈవో సాంప్రదాయ పద్ధతిలో వారిని ఘనంగా సన్మానించారు. తదుపరి అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు భక్తాదులను ఎంతగానో ఆకట్టుకుంది. తదుపరి మహిళ సంఘం వారిచే కోలాట ప్రదర్శన కూడా అందర్నీ ముగ్ధుల్ని చేసింది. ప్రతినెల పౌర్ణమి గరుడ సేవలను దాతల సహాయ సహకారంతో నిర్వహిస్తున్నామని, ఇందుకు దాతలకు ఆలయం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తుల మదిని

## దోచుకుంటున్న భజన బృందాలు

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి నమ్మోత్సవాలలో ప్రతిరోజు స్వామి వారు ఉత్సవం పై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. స్వామివారిని ఆలయ అర్చకులు వివిధ పుష్పాలతో అలంకరణ గావించి.. మిరుమిట్లు గొలుపే విద్యుత్ కాంతుల మధ్య స్వామి వారు విహరిస్తుండగా స్వామివారిని భక్తులు దర్శిం చుకుని పునీతుల వుతున్నారు. అదే సమయంలో కదిరి ప్రాంతం లోని భజన బృందాలు కళాకారులు స్వామివారి ఉత్సవ వాహనం ముందు తమ కళా ప్రదర్శనను నిర్వహిస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నారు.చెక్కభజనలు, మహిళల కోలాటం విపరీతంగా భక్తులను ఆకర్షిస్తున్నాయి.




## దౌర్జన్యంగా ఫెన్సింగ్ ధ్వంసం చేశారు

**- స్థల యజమానులు పోలా వెంకటనారాయణ, పోలా రంగయ్య, పోలా ప్రభాకర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం మండల పరిధిలోని కుణుతూరు పొలంలో సర్వేనెంబర్ 546లో 2005లో 3.5 ఎకరాలు పెన్సింగ్ ను అక్రమ దారులు ధ్వంసం చేశారని బాధితులు పోలా వెంకటనారాయణ, పోలా రంగయ్య, పోలా ప్రభాకర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది ఇతరులతో కలిపి జిపి చేయించుకున్నామని స్థలంలోకి రావడం జరిగిందని, తాము కోర్టు నుంచి కమిషన్ వేయించి సర్వే చేయించుకోవాలని బోర్డును పాతడం జరిగిందన్నారు. తాము సబ్ డివిజన్ కూడా చేయించినా కూడా ఆ స్థలాన్ని కొందరు కబ్జా చేయాలని ఈ నెల 5వ తేదీన కొందరు వచ్చి మా స్థలంలో వేసిన పెన్సింగ్లు బోర్డును జెసిబితో ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపేట ఆది ఈ స్థలాన్ని వేరే వారితో జిపి చేయించుకున్నారని ఆయన పంపితే ఇక్కడికి వచ్చామని చెప్పినట్లు బాధితులు తెలిపారు. అంతేకాకుండా మాపై బెదిరింపులు కూడా దిగడం జరిగిందని, ధ్వంసం చేసిన గస్తీ ఓంకార్ చంద్రశేఖర్ గోకుల గణేష్ కిరణ్ కుమార్ దస్తగిరి మనోహర్ వీరితో పాటు మరికొందరిపై టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మంత్రి సత్య కుమార్ డిస్టిక్ కూడా తీసుకొని వెళ్తామని తెలిపారు. అన్ని ఆధారాలు మా మా దగ్గర ఉన్నాయని వారు తెలిపారు. న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడుతామని బాధితులు తెలిపారు.

## ప్రమాదవశాత్తు కిందపడి పెయింటర్‌కు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీవో ఆఫీస్ వద్ద ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడడంతో పెయింటర్ రామయ్య కు తీవ్ర గాయాల య్యాయి. రెండంతస్తుల భవనంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన తనని గమనించిన తోటి కార్మికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్‌కు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే ఎలక్ట్రీషియన్ లక్ష్మీనరసింహకు విద్యుత్ షాక్ తగిలింది. ఆసుపత్రి పరిధిలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించడంతో అతని చేతికి తీవ్ర గాయాలయ్యా యి. దీంతో అతనిని హుటా హుటినా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం అతనికి ఎలాంటి ప్రాణాపాయం లేని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించాలి..
### – సెక్రటరీ మంజుల

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పంచాయతీకి ఆర్థిక వనరులైన ఇంటి పన్ను, దుకాణాల లైసెన్సు ఫీజులు, కుళాయి పనులు మార్చి చివరి నాటికి చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని మేజర్ పంచాయతీ సెక్రెటరీ మంజుల తెలిపారు. మండల కేంద్రంలో సుమారు 50 లక్షల వరకు ఇంటి పన్ను, దుకాణాల పన్ను, కుళాయిలు పన్ను వసూలు కావాల్సి ఉందన్నారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 31 నాటికి 100 శాతం పూర్తి చేయాల్సి ఉండగా నేటి వరకు 60 శాతం వసూళ్లు చేసినట్లు ఆమె తెలిపారు. పన్ను బకాయిలు చెల్లించని వారు మార్చి చివరి నాటికి చెల్లించాలని లేనిపక్షంలో తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. దుకాణాలు, గృహస్తు లు తోపాటు మండల కేంద్రంలోని తొమ్మిది ప్రభుత్వ కార్యాల యాల నుండి గత రెండు సంవత్సరాలుగా ఇంటి పన్ను బకాయిలు ఉన్నట్లు ఆమె తెలిపారు, సకాలంలో ఇంటి పన్ను చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## మతిస్థిమితం లేని ఓ మహిళను రక్షించిన హిందూపురం పోలీసులు..
### – వెస్ట్ బెంగాల్ కు చెందిన మహిళ ప్రాణాలు కాపాడి భర్త చెంతకు చేర్చిన వైనం..

హిందూపురం మేజర్ న్యూస్:– వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన ఓ మతిస్థిమితం లేని మహిళ ను హిందూపురం పోలీసులు కాపాడి ఆమె భర్త చెంతకు చేర్చిన వైనం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన పూజిత మతి స్థిమితం లేక ఇంటి నుండి వచ్చి భువనేశ్వర్ ట్రైన్ ఎక్కి బెంగళూరు వైపు వచ్చింది. అయితే ట్రైన్ కంపార్ట్మెంట్ లో పక్కనే ఉన్న బెంగళూరుకు చెందిన వారి సెల్ ఫోన్ తీసుకొని వారి బంధువులతో ఫోన్లో మాట్లాడారు. అయితే పూజిత హిందూపూర్ రైల్వే స్టేషన్ లో దిగి వెళ్లిపోయిందని , పూజిత భర్తకు ఫోన్ లో తెలపగా, వెంటనే పూజిత భర్త సుమన్ రాయ్ వెస్ట్ బెంగాల్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వెస్ట్ బెంగాల్ ఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న కి ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ , వెంటనే పోలీసులు బృందాల ని రంగం లోకి దింపారు డిఎస్పీ కె.వి మహేష్ నేతృత్వంలో వెంటనే రంగంలోకి దిగిన టూ టౌన్, సిఐ కరీం,వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ తన సిబ్బందితో మహిళను ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హిందూపూర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఓ మహిళ ఉన్నట్లు అక్కడ కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకొని మహిళను సురక్షితంగా కాపాడి వెంటనే పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని భర్త సుమన్ రాయ్ కి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెస్ట్ బెంగాల్ నుండి హుటాహుటిన పోలీస్ స్టేషన్ వచ్చిన భర్త సుమన్ రాయ్ కి ఆమెను అప్పగించారు. జిల్లా ఎస్పీ వి.రత్న తీసుకున్న చొరవ హిందూపురం టూ టౌన్ సిఐ కరీం, ఎస్ఐ శ్రీధర్ ,పోలీస్ సిబ్బంది కి తమ భార్యని ప్రాణాలతో సురక్షితంగా అప్పచెప్పి నందుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.మహిళను సురక్షితంగా కాపాడి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన హిందూపురం పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.



## వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన ఉండాలి..



పుట్టపర్తి.మేజర్ న్యూస్: వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోదారుల సమైక్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. మార్చి 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వినియోగదారుల రక్షణ చట్టం 2019 పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక వస్తువు కొనుగోలు చేయడం, సేవలను ఉపయోగించుకోవటం సహజం అని,నాణ్యత లేని ఉత్పత్తులు, తప్పుడు ప్రకటనలు, అధిక ధరలు, సరైన సేవలు అందకపోవడం వంటి సమస్యల నుంచి పరిహారం కోసం వినియోగదారులకు వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలులో ఉందన్నారు. సురక్షితమైన ఉత్పత్తులు సేవలు పొందే హక్కు న్యాయమైన ధరకు వస్తువులు సేవలు పొందే హక్కు,తప్పుడు ప్రకటనల %౮% మోసాల నుండి రక్షణ హక్కు, సమస్యలు ఎదురైతే, న్యాయపరమైన పరిష్కారం పొందే హక్కు, నష్టం వాటిల్లితే నష్టపరిహారం పొందే హక్కు, ఈ చట్టం లో మారుతున్న కాలానికి సాంకేతిక సౌలభ్యాలకు అనుగుణంగా ఈ కామర్స్ ,ఆన్లైన్ వ్యాపారంపై నియంత్రణ ఈ చట్టం లో వుందన్నారు. ఇప్పటికే చాలా మంది ఆన్‌లైన్ సేవలను ఉపయోగిస్తున్నారని,ఆన్‌లైన్ షాపింగ్ కూడా ఈ చట్ట పరిధిలో ఉంటుందన్నారు. తప్పుడు ప్రకటనలు ఇచ్చే కంపెనీలకు జరిమానా %౮% శిక్ష తో తప్పుడు ప్రకటనలలో కనిపించే సెలబ్రిటీల పై కూడా చర్యలున్నాయన్నారు. 1 కోటి రూపాయల లోపు కేసులు జిల్లా కమిషన్ ఎదుట, 1 కోటి రూపాయలు నుండి 10 కోట్ల మధ్య కేసులు రాష్ట్ర కమిషన్ ఎదుట , 10 కోట్ల రూపాయలు పైబడిన కేసులు జాతీయ కమిషన్ ఎదుట దాఖలు చేయవచ్చునన్నారు. ఇక మీదట వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు నమోదు చేసే వెసులుబాటు ఉందని, నాణ్యత లేని ఉత్పత్తులపై , తయారీదారులు, విక్రయదారులు, సేవాదారులు అందరూ బాధ్యత వహించాలన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితికి లోబడి కమిషన్ ఎదుట ఫిర్యాదులు దాఖలు చేయవచ్చునన్నారు. వినియోగదారులలో చైతన్యం రావాలని,అప్పుడే వినియోగదారుల రక్షణ చట్టం యొక్క లక్ష్యం నెరవేరుతుందన్నారు.

## అర్హులైన రైతులందరికీ విశిష్ట సంఖ్య నమోదు చేయాలి




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలో అర్హులైన రైతులందరికీ ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా సక్రమంగా రైతు గుర్తింపు విశిష్ట సంఖ్యను నమోదు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. రైతాంగా అభివృద్ధి, సంక్షేమం, పంట నష్ట పరిహారం, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు, భూముల కలయ విక్రయాలకు ప్రభుత్వం రూపొందిస్తున్న విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కాగా వ్యవసాయ శాఖ అధికారులు పీఎం కిసాన్ పథకానికి అర్హులైన రైతులను మాత్రమే నమోదు చేస్తున్నారని, మిగిలిన రైతులను నమోదు చేయడం లేదని తద్వారా రైతాంగం నష్టపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. మండలంలో కుమారు 18,000 మంది రైతు లు ఉండగా కేవలం పిఎం కిసాన్ పథకం లోని 15,200 మంది రైతులకు మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయడం దారుణమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చేర్పులు మార్పులు జరిగిన డి-పట్టా భూములను, ది సర్వే జరగని భూములను సాంకేతిక కారణాలతో విశిష్ట సంఖ్య నమోదు చేయకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు గుర్తింపు విశిష్ట సంఖ్య నమోదును రెండు నెలలుగా చేపడుతున్న కేవలం 40 శాతం మాత్రమే నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన అర్హులైన రైతులందరికీ విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసేలా ప్రభు త్వం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద మంజూరు చేసే 20,000 ఆర్థిక సాయం ఈ విశిష్ట సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు అందించాలని కోరారు.

## హంద్రీనీవా నిర్వహణ ప్రైవేట్‌పరం చేయడం రైతాంగానికి నష్టం



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి రాయలసీమ రైతాంగానికి సాగునీరు అందించడానికి నిర్మించిన హంద్రీనీవా కాలువ నిర్వహణను ప్రైవేట్ పరం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదన రైతాంగానికి భవిష్యత్తులో నష్టం చేకూరుస్తుం దని, ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని లేనిచో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం నాయకులు హెచ్చరిం చారు. ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను వేదికరణ చేస్తూ నిరుద్యోగుల కడుపు కొడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విధానాన్ని రైతాంగ వ్యవస్థలోనూ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించడం దారుణమన్నారు. రాయలసీమ రైతాంగానికి ప్రాణ ధారమైన హంద్రీనీవా కాలువ నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కాలువల ప్రైవేటీకరణతో ప్రారంభమైన ఈ విధానం భవిష్యత్తులో పెద్దపెద్ద రిజర్వాయర్ల నిర్వహణలోనూ అమలు చేసే ప్రమాదం ఉందన్నారు. తద్వారా అన్నదాతలు ప్రైవేట్ ఏజెన్సీల దయాదాక్షి న్యాలపై ఆధార పడాల్సి నా పరిస్థితి నెలకొంటుంది అన్నారు. నిర్వహణ పేరిట రైతుల నుండి సొమ్ము వసూలు చేసే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. అతివృష్టి అనావృష్టి కారణంగా అప్పుల ఊబిలో ఊరుకు పోతున్న రైతాంగానికి ఆదుకొనకపోగా వారిపై మరింత భారం మోపెలా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నా యన్నారు, రైతాంగానికి భారంగా మారే ఈ విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామన్నారు. అలాగే పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 17న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో కార్మికులు ప్రజలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం కార్యదర్శి పోతులయ్య, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబు జాన్, రహీం, పకీరప్ప, ఓబులేసు, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## 17న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మల్లారెడ్డి తెలిపారు. ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాటా ట్రస్ట్, యం.యస్.యన్ ఫార్మా సంస్థల కొరకు ౹17.03.2025 (సోమవారం)౹ స్థానిక ౹ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్ డి టి స్టేడియం ఎదురుగా, అనంతపురము౹ నందు ౹10వ తరగతి పాస్ / ఫెయిల్, ఇంటర్ పాస్ / ఫెయిల్, డిగ్రీ పాస్ / ఫెయిల్ అయిన 17 %–% 30 సంవత్సరముల వయస్సు౹ కలిగిన నిరుద్యోగ ౹"యువతీ, యువకుల"౹ కొరకు ఉద్యోగమేళా నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగ మేళాలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాటా ట్రస్ట్, యం.యస్.యన్ ఫార్మా సంస్థలు వివిధ కోర్సులలో స్టైఫెండ్ తో కూడిన ఉచిత శిక్షణలు కల్పించి, ఉద్యోగ అవకాశములు కల్పించబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ రెసూమ్ / బయోడేటాతో 17.03.2025 (సోమవారం)వ తేదీన హాజరుకావలెను. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉద్యోగ అవకాశములను ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

## పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం..



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ టీజీ వెంకటేష్, మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ ఆదేశాల మేరకు మార్చి 16 సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని ఆర్య వైశ్యులు ఐక్యతతో,ప్రతి గ్రామంలోనూ, పట్టణంలోనూ, మండల కేంద్రాల యందు, జిల్లా కేంద్రాల యందు, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, విగ్రహాలు లేని చోట చిత్రపటాలు ఏర్పాటు చేసుకొని పూలమాలలు వేసి 123వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ . ఆర్యవైశ్యులు ఐక్యతతో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ప్రకటనలో తెలియజేశారు

## మహాధర్నాను విజయవంతం చేయండి

నల్లమాడ, మేజర్ న్యూస్: పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పు అమలు చేయాలని, 132,142, 680 జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న విజయవాడలో జరిగే మహాధర్నా ను కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని నల్లమాడ పారిశుద్ధ్య కార్మికులు కోరారు. శుక్రవారం పంచాయతీ కార్మికుల చలో విజయవాడకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్మికులకు మినిమం పే స్కేల్ అమలు చేయాలని, బకాయి జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్, పంచాయతీ కార్మికులు నరసింహులు, గంగాధర్, శ్రీరాములు, గంగాధర్, నాగలక్ష్మి, గాయత్రి, గంగాదేవి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

### – ఏపీఎస్ఎస్ డిసి జిల్లా నైపుణ్య అధికారి హరికృష్ణ



మడకశిర, మేజర్ న్యూస్:ఈ నెల 20న గురువారం మడకశిర లో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఏపీఎస్ఎస్ డీసీ జిల్లా నైపుణ్య అధికారి హరికృష, ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నిరుద్యోగులకు సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్డిసీ) మడకశిర ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కొరకు స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంనందు 20 వ తేదిన 5 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పి%శీ%చడం కోసం నిరుద్యోగ యువతి, యువకులకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబ్ మేళా లో పాల్గొనే వారి వయస్సు18 సం..నుండీ 35 సంవత్సరంలోపు ఉండాలన్నారు.10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారికి నెలకు రూ 12వేలు నుండి రూ 20వేలు వరకు జీతం ఉంటుందన్నారు. ఎంపికైన ఉద్యోగులు శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, పెనుగొండ, అనంతపురం, హైదరాబాద్, బెంగళూరు లలో ఉద్యోగం చేయవలసి ఉంటుందన్నారు.జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు, ఆధార్ కార్డు, విద్యా అర్హత పత్రాలు తీసుకొని ఉదయం 9 గంటలకి హాజరు కాగలరని ప్రిన్సిపాల్ తెలిపారు, కావున శ్రీ సత్య సాయి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ మేళాకు హాజరై, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాది పొందగలరని ఏపీ ఎస్ఎస్ డీసీ జిల్లా నైపుణ్య అధికారి హరికృష్ణ, ప్రిన్సిపాల్ లు తెలిపారు.

## ఘనంగా చంద్రమ్మ పండుగ వేడుకలు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని దిగువ అచ్చంపల్లి గ్రామంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా గ్రామస్తులు మహిళలు కలసి ముగ్గులు వేసి, పిండి వంటకాలతో తయారుచేసిన జ్యోతులను చంద్రమ్మ ముగ్గు పై ఉంచి పాటలు పాడుతూ, పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు రాత్రి సమయంలో చంద్రమ్మ పాటలు పాడి పండుగని నిర్వహించి,5వ రోజు అయిన శుక్రవారం పౌర్ణమి రోజున పండుగ ముగుస్తామని మహిళలు తెలిపారు. చివరి రోజు అయిన శుక్రవారం రోజున గ్రామంలో ఉన్న ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చంద్రమ్మ పాటలు పాడుతూ చంద్రమ్మ పండుగను మహిళలు సాగనంపుతారు. ఇప్పటికీ గ్రామాలలో ఈ చంద్రమ్మ పండుగ ఆనవాయితీగా రావడం విశేషం. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం వర్షాలు కురిసి, పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ పండుగను నిర్వహిస్తామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం మోద పంచాయతీ పుట్టుగుర్లపల్లి గ్రామంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు రమేష్ ఏర్పాటు చేసిన పుట్టగుర్లపల్లి సెంటర్లో గల స్తూపం వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు జనసైనికులు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు బిందునగర్ లోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో 80 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి అభిమానుల తరపున జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు జనాల్లోకి నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్ రైతు సంక్షేమం మహిళల రక్షణ భూ ఆక్రమణలు వంటి సమస్యలపై ఫోకస్ పెట్టారు. పార్టీ సభలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై పవన్ గళమెత్తేవారు. ఆయన ఉపన్యాసం యువతకు గూస్‌బంప్స్ తెప్పించింది. రాను రాను జనసేనాని విధానం మారుతూ వచ్చింది. 2019లో వామపక్షాలతో దోస్తీ చేసిన పవన్ నెమ్మదిగా బీజేపీ సిద్ధంతాల వైపునకు రావడం మొదలు పెట్టారు. సనాతన ధర్మాన్ని పాటిస్తూ దాని విశిష్టతను ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశారు. 2014లో పార్టీ పెట్టినప్పుడు చేగువేరాను అనుసరించిన పవన్ కళ్యాణ్ 2024 వచ్చే సరికి అంటే



పదేళ్ల తర్వాత సనాతన ధర్మానికి జై కొట్టారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడం అని దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన గురించి పవన్ కళ్యాణ్ కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి ఆరోజు నుంచి ఈరోజు వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో జనసేనా పార్టీ నిమగ్నమై ఉందని హర్షంవ్యక్తం చేశారు. ఇక ముందు కూడా జానసేనా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిలుపుదలకు ముఖ్యమంత్రి స్పందించాలి..

### – సిపిఐ నిరసనలో జిల్లా కార్యదర్శి సి. జాఫర్ డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** కమ్యూనిస్టుల బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ నిలుపుదలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక టవర్ క్లాక్ వద్ద విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ... 32 మంది బలిదానాలతో స్థాపించిన సంస్థ, కమ్యూనిస్టుల రాజీనామాలు, నాడు ఇందిరాగాంధీ స్పందనతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడోమారు మోడీ అధికారంలో వచ్చిన తర్వాత ప్రైవేటీకరణకు పూనుకోవడం, ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది ఉద్యోగ ఉపాధి, రెండు లక్షల కోట్ల ఆస్తులు, విదేశీ కంపెనీలు మిట్టల్, పోస్కో కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. 1700 రోజులుగా ఉద్యమం, విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ డిమాండ్ మేరకు నరేంద్ర మోడీ స్పష్టత ఇవ్వాలన్నారు. సొంత ఇనుప ఖనిజం గనులు ఉన్న ప్రతి స్టీల్ ప్లాంట్ కు ఖనిజం తవ్వడానికి టన్నుకు రూ.600 ఖర్చు అవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ టన్ను తవ్వడానికి మార్కెట్లో రూ.8 వేలు ఖర్చు వస్తుందన్నారు. సంవత్సరానికి 3,500 కోట్ల అదనంగా ఖర్చు అవుతుందని, దీనిని నష్టంగా చూపించి ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం చంద్రబాబు, బీహార్



నితీష్ కుమార్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకుని వచ్చి ఎన్నికల ముందు విశాఖ కార్మికులకు చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు, జె. రాజారెడ్డి ,ఎన్ .శ్రీరాములు, చేతివృత్తుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సి. లింగమయ్య, ఏపీ మహిళా సమైక్య ఏ .పద్మావతి, అనంతపురము నగర సహాయ కార్యదర్శులు, బి. రమణయ్య ,కె. అల్లిపీర, అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సంతోష్ కుమార్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, హనుమంతు ,కుల్లాయి స్వామి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు, పార్వతీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మానుష్య ప్రదేశాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయాలని లక్ష్యంగా డ్రోన్ కెమెరా తో క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు నిఘా ఏర్పాటు పెట్టడం జరిగింది. నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు. శుక్రవారం పెనుగొండ పట్టణ పోలీస్ స్టేషన్ తోపాటు గా పలు పోలీస్ స్టేషన్లో పరిధిలో పట్టణ, చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట, జూదం తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ప్రత్యేకంగా పాడుపడిపోయిన ఇల్లు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరిగింది.బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక



కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.





## వజూఖానాను ప్రారంభించిన నగర మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రెండవ రోడ్డు లో ఉన్న బహుద్దీన్ మసీదు నూతన వజ్జు ఖానాను అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం శుక్రవారం రాత్రి ప్రారంభించారు. మసీదు ప్రాంగణంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా వజూ ఖానాను నూతనంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా వజూ ఖానాను ప్రారంభించారు. అనంతరం ఆయన ముస్లింల తో కలిసి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి ఫరీదుద్దీన్ ట్రెజరర్ షబ్బీర్ సెక్రటరీ పర్వేష్, హసన్ రజా హబీబ్ హుస్సేన్ సమీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బత్తల హరి ప్రసాద్‌ను సన్మానించిన తనకల్లు వైసిపి కన్వీనర్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ను తనకల్లు మండల నూతన వైఎస్ఆర్సిపి కన్వీనర్ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా నే డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ను పూలమాలలు వేసి, దృశ్యాలు వలు కప్పి ఘనంగా సన్మానించారు. తనకల్లు మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ కృషి చేస్తానని మండల కన్వీనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్, ఎన్ పి కుంట మండలాల కన్వీనర్లు మణికంఠ నాయక్, రంగారెడ్డి తో పాటు నాయకులు నరేంద్ర, సూర్యనారాయణ, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జెసి పార్క్‌లో ఘనంగా హెూలీ సంబరాలు

**- సిక్కు వేషధారణలో పట్టణ ప్రజలను ఆకర్షించిన జేసీ ప్రభాకర్ రెడ్డి**

**- హెూలీ సంబరాల్లో స్టెప్ వేసిన ఎమ్మెల్యే**



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో హెూలీ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని చుక్కలూరు రోడ్డు కొత్త బ్రిడ్జి దగ్గర జెసి పార్క్ నందు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. హెూలీ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సిక్కు వేషధారణలో పట్టణ ప్రజలను ఆకర్షించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా రంగులు జల్లుకుంటూ అందరూ సంబరాలు చేసుకున్నారు. హెూలీ వేడుకల్లో తండ్రి తనయులు పిల్లలతో కలిసి స్టెప్పులేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, జేసీ అభిమానులు, పట్టణ ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమన్వయకర్తగా మెట్టును తొలగించాలి

**- లేకపోతే దుర్గంలో వైఎస్సార్సీపీకి మనుగడ ఉండదు - క్రియాశీలక కార్యకర్తల సస్పెండ్‌పై పునరాలోచించాలి**

**- లేదంటే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధం - వైస్సార్సీపీ శ్రేణులు, కౌన్సిలర్ల అల్టిమేటం**

రాయదుర్గం, మేజర్ న్యూస్: పార్టీ ఆవిర్భావం నుండి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమించి క్రియాశీలకంగా వ్యవహరించిన మమ్మల్ని సస్పెండ్ చేయడం పై పునరాలోచించాలని, మేము ఏవిధంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డామో తెలియజేయకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, నోటీసులకు మా సమాధానం లేకుండా పార్టీ నుండి ఎలా సస్పెండ్ చేస్తారని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్న రాళ్ళ తిమ్మారెడ్డి, డి.హీరేహాళ్ ఎంపీపీ పవిత్ర భర్త, మాజీ మండల కన్వీనర్ బోయ వన్నూరుస్వామి, రాయదుర్గం మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష తో పాటు కౌన్సిలర్లు డిష్ గోవిందరాజులు, శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు వచ్చిన వార్తకు స్పందించిన వారు శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 10వ వార్డు కౌన్సిలర్ ఏటూరి అనిత ఇంట్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న మెట్టు గోవిందరెడ్డి అసమర్థతకు మారుపేరుగా నిలిచాడని ఆరోపించారు. ఆయన ఏ రోజు కూడా కార్యకర్తల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. భజన పరులను మాత్రమే ఆయన దగ్గరకు తీసుకుంటారని పార్టీ మనుగడ కోసం కష్టించి పనిచేసే వారంటే అతనికి గిట్టదని ధ్వజమెత్తారు. మా పార్టీలో వర్గాలు లేవని, ఆయనే వర్గాలు సృష్టించేలా వ్యవహరించారని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డితో 15 నుండి 20 ఏళ్ల అనుబంధం ఉన్నవారు కూడా ఆయన వెంట వెళ్లి పార్టీ మారలేదని వివరించారు. అయితే ఆయనపై ఉన్న అభిమానంతో ఆయన తో ఫోటోలు దిగి ఉండవచ్చుగాక, ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపుకే కృషి చేశామని స్పష్టం చేశారు. మెట్టు గోవిందరెడ్డి 2019 లో టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరారన్నారు. ఆయన పార్టీలోకి వచ్చిన తరువాతే పార్టీ భ్రష్టు పట్టిందనేది నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో కార్యకర్తలపై దాడులు, కేసులు ఎన్ని జరిగినా ఆయన ఏ నాడు కూడా సకాలంలో స్పందించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలువకుండా, ఎక్కడో బెంగుళూరులో ఉండడమే సరిపోయింది గాని పార్టీ అభివృద్ధి కోసం ఎప్పుడు పనిచేశారని ప్రశ్నించారు. నీవు కార్యకర్తలకు అండగా ఉండి ఉంటే, "మెట్టు గోవిందరెడ్డి ఆయన నివాసంలో అందుబాటులో ఉంటారు" అని సోషియల్ మీడియాలో ఎందుకు పోస్టులు చేయించాల్సి వస్తుందో అధిష్టానమే గ్రహించాలి. ఏ రోజు కూడా కార్యకర్తలకు అండగా ప్రెస్ మీట్ పెట్టిన దాఖలాలు లేవని ఆరోపించారు. అంతే కాకుండా శింగనమల నియోజకవర్గంలో ఓ రెడ్డి ఇంట్లో రాయదుర్గం ప్రజాప్రతినిధిని రహస్యంగా ఎందుకు కలిశాడో దుర్గం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వివరించాలని డిమాండ్ చేశారు. అక్కడే మెట్టు అసమర్థత బహిర్గతం అయిందని దెప్పిపొడిచారు. అలాంటి మెట్టు గోవిందరెడ్డి వల్ల పార్టీకి నష్టమే గాని, ఒరిగేదేమి లేదని ఎద్దేవా చేశారు. ఆయనను పార్టీ సమన్వయకర్త నుండి తొలగించి ఇతరులకు సమన్వయకర్త బాధ్యతలు అప్పగిస్తే వైస్సార్సీపీ బలపడి, వచ్చే



ఎన్నికల్లో జెండా ఎగురవేయగలం అని ఘంటా పథంగా చెబుతున్నామన్నారు. జిల్లాలోనే అత్యధికంగా (41 వేల చిలుకు) ఓట్ల తేడాతో ఘోరపరాజయం పొందిన ఆయనే సమన్వయకర్తగా ఉంటే వచ్చే ఎన్నికల్లో ఇంతకంటే రెట్టింపు అంటే సుమారు 90 వేల ఓట్ల మెజార్టీతో మెట్టు గోవిందరెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు.

### మూకుమ్మడి రాజీనామాలు

వైఎస్సార్సీపీ అధిష్టానం నస్పెండ్ పేరుతో ఆరుగురిపై వేటు వేయడం ఆశ్చర్యకరమని, మాతో సంజాయిషీ తీసుకోకుండా ఆకస్మికంగా నస్పెండ్ చేస్తూ ప్రకటించడం బాధాకరమని వారు తెలిపారు. సస్పెండ్ పై పునరాలోచించుకోవాలని, లేని పక్షంలో నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మరో 16 మంది కౌన్సిలర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఇది ఆరంభం మాత్రమే అని, గ్రామ గ్రామం తిరిగి మెట్టు గోవిందరెడ్డికి వ్యతిరేకంగా రాజీనామాల పర్వం కొనసాగించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.

### జగన్ అంటే ముద్దు, మెట్టు, మున్సిపల్ చైర్మెన్ వద్దు

మేము పార్టీ కోసం పనిచేస్తామని, వైఎస్ జగన్ అంటే ముద్దు, అసమర్థతకు మారుపేరుగా ఉన్న మెట్టు, కౌన్సిల్‌లో వర్గాలు ఏర్పడడానికి కారకురాలైన మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప వద్దు అని నస్పెండ్ అయిన కౌన్సిలర్లు అన్నారు.

### మున్సిపల్, చైర్మెన్‌పై త్వరలోనే అవిశ్వాస తీర్మానం

వైస్సార్సీపీ కౌన్సిలర్లపైనే కక్షగట్టి వార్డుల్లో అభివృద్ధికి సహకరించని మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళు శిల్ప పై త్వరలోనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, దించడం ఖాయమని మూకుమ్మడి రాజీనామాలు చేయడానికి సిద్ధపడిన 12 మంది కౌన్సిలర్లు తెలిపారు. ఇంకా కౌన్సిలర్ బండి అజయ్, బొమ్మనహాళ్ ఎంపీపీ భర్త చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి వల్ల పార్టీ గంగలో మునగడం ఖాయమని, ఈ విషయం పార్టీ అధిష్టానం గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ మాజీ మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డి, యోగీశ్వర్ రెడ్డి, కల్యం ఎంపీటీసీ భర్త సురేష్ తో పాటు సర్పంచ్ లు డీసీఎంఎస్ మల్లికార్జున, కల్యం నాగరాజు, కాదలూరు హనుమంతరెడ్డి, జాజరకల్లు శ్రీనివాస్ రెడ్డి, నాగలాపురం హనుమంతరెడ్డి, మురడి గంగప్ప, రాజీనామాకు సిద్ధపడిన కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**- ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి - 6వ రోడ్డులో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**

**- ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు - స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు ఓంకార్ రెడ్డి ఆధ్వర్యంలో 6వ రోడ్డు లో గల మసీదులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు స్వాగతం పలికారు. ముందుగా మసీదులో ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. మసీదుకు కావలసిన వంట సామాగ్రిని టిడిపి నాయకుడు ఓంకార్ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా మసీదు నిర్వాహకులకు అందజేశారు. అక్కడే ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. అనంతరం టిడిపి నాయకుడు దాదు ఆధ్వర్యంలో బళ్లారి బైపాస్ లోని ఆటో హబ్ లో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా ముస్లిం



సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత పలహారాలు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. నగరంలో ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు దగ్గుపాటి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వలసలు నివారించి తక్షణమే ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

### పెండింగులో ఉన్న రూ. 50కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవరెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా వలసలు నివారించి, తక్షణమే రైతులు, రైతు కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని, అదేవిధంగా కూలీలకు రూ.50కోట్ల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కేశవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐదుకల్లు సదాశివ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బి కేశవరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 31 మండలాల్లోని 425 గ్రామపంచాయతీల్లో వ్యవసాయ పనులు లేకపోవడంతో రోజు 42 వేలమంది కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నట్లు గుర్తు చేశారు. పనులు చేసి పది వారాలు గడచినా వారికి వేతన బకాయిలు జమ చేయకపోవడం వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని వాపోయారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోందని, దీనిని కూలీలందరూ ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాజకీయ నాయకుల జోక్యాన్ని నిలువరించాలని కోరారు. స్థానికంగా పనులు లేకపోవడంతో పాటు కూలీలు జీవనం కోసం కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఏపీలోని కోస్తా జిల్లాలకు వలసలు పోతున్నారని గుర్తు చేశారు. మనుషులు వెళ్లిన చోట సరైన వసతులు లేక వలస కూలీలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కూలీలు వలసలు పోకుండా ఆదుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పారదర్శంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం రూ.700 ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు అందించి వారికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ కారణాలతో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్‌నాయకులు గన్నేమల్లేసి పాల్గొన్నారు.

## మాయాజాల మార్కెట్ వలలో పడకండి

**కల్తీలు మోసపూరిత ప్రకటనలు నమ్మకండి వినియోగదారుల**

**చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**

**మానవ హక్కుల (గ్రా) మండల మహిళా అధ్యక్షురాలు వండ్రమ్మ**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వినియోగదారులు మోసపోకుండ అండగా వినియోగదారుల రక్షణ చట్టం ఉంది. ఈ చట్టంపై ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం (గ్రా) వ్యవస్థాపకులు కాశల కోనయ్య ఆదేశాల మేరకు కనేకల్ మండల మహిళా అధ్యక్షులు పి వండ్రమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులు మోసపోకుండా అన్ని చట్టాలపై అవగాహన కలిగి ఉండి మన హక్కులను సద్వినియోగపరచుకోవాలని అన్నారు. 1986 మార్చి 15ను ప్రపంచ వినియోగదాల దినోత్సవం గా జరుపుకుంటారని గుర్తు చేశారు. 1986 నుంచి అమలులో ఉండి 2019లో మెరుగుదిద్దారు. మార్పులతో ఏర్పడిన ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ చట్టం ఐక్యరాజ్యాసమితి రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ చట్టం అమలులో లోపాలను గుర్తించి మరలా 2019లో వినియోగదాల చట్టాన్ని తీసుకురావడం జరిగింది. కావున ఈ చట్టం ద్వారా కల్తీలు మోసపూరిత ప్రకటనలు సేవా లోపాలకు సంబంధించి వినియోగదారులకు రక్షణ కల్పిస్తుంది. ప్రస్తుత మార్కెట్ మాయాజాలంలో వినియోగదారులు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ మేరకు వినియోగదారులు, ప్రజలు కొనుగోలు చేయు సమయంలో అవి ప్రభుత్వ గుర్తింపు పొందాయ, వాటి తుకాలు, ఆ వస్తువుకు వినియోగ సమయం ఉందా, ఐ ఎస్ ఐ గుర్తింపు కలిగి ఉందా లేదా అనే పలు అంశాలను వివరించారు. కావున ప్రతి ఒక్కరూ వినియోగించు వస్తువులు సరైనవా కాదా, వాటిపై గుర్తింపు ఉందా, వినియోగించు సమయంలో అన్ని వాటిని గుర్తించి వాటిని తెలుసుకుని ప్రశ్నించే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉంటుంది. కావున ప్రజలు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.



## ముందస్తు అక్రమ అడ్మిషన్లను నియంత్రించాలి

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్**

**ఉరవకొండ, మేజర్ న్యూ స్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రవేట్ విద్యాసంస్థల యా జమాన్యాలు విద్యా సంవత్సరం పూర్తి కాకమును పే ముందస్తు అక్రమ అడ్మిషన్లకు తెరతీశాయని, జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే అక్రమ అడ్మిషన్లను నిలువరించి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ విలేకరులతో మాట్లాడారు. 2024 - 25 విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే జిల్లాలో ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ముందస్తు అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నాయని, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు అక్రమ అడ్మిషన్లు అడ్డుకోకుండా తెలిసి తెలియనట్టు చోద్యం చూస్తున్నారు అని విమర్శించారు. అక్రమ అడ్మిషన్లు నియంత్రించాలని ప్రతి ఏడాది విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి కేవలం ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తు అక్రమ అడ్మిషన్లకు తెరతీసినా వాటిని అడ్డుకోకపోవడం విద్యాశాఖ వైఫల్యమే అని వాపోయారు. ఇప్పటికైనా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అక్రమ అడ్మిషన్లను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. అలాంటి విద్యాసంస్థల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎర్రి స్వామి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## చూడి గొర్రెలకు సీమంతం - గొర్రెల కాపరులకు అధిక లాభాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం గ్రామం నందు చూడి గొర్రెలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్, విర్బాక్ కంపెనీ వారి ప్రతినిధులతో స్థానిక గొర్రెల కాపరులను కలిసి మూడవ నెల కూడా మందులను ఉచితంగా విర్బక్ కంపెనీ వారు పంపిణీ చేశారు. జనవరి నెలలో నట్టల నివారణ మందు ట్రైక్లా బెండజోల్ మరియు ఐవరమేక్టిన్ తాపించిన తర్వాత జనవరి నెలలో పది రోజులు, ఫిబ్రవరి నెలలో పది రోజులు, మార్చి నెలలో పది రోజులు మరియు గ్రోవి ప్లెక్స్ అనే పోషక ఆహారాల పంపిణీ ఉచితంగా చేశారు. ఈ టానిక్కులు చూడి గొర్రెలకు తాపించడం ద్వారా గర్భంతో ఉన్నటువంటి చూడి గొర్రెలు ఒత్తిడి లేకుండా, ఆరోగ్యకరమైన పిల్లలను, సాధారణ గొర్రెలకు పుట్టిన పిల్లల కంటే సీమంతం చేసి, పోషకాల టానిక్కులు ఇచ్చిన గొర్రెలకు పుట్టిన పిల్లలు ఒకటిన్నర కేజీ బరువు ఎక్కువగా తూగాయని లబ్ధిదారులు అయిన గొర్రెల కాపర్లు సంతోషం వ్యక్తపరిచారు. గ్రామంలో 12 మంది గొర్రెల కాపరులకు చెందిన 60 చూడి గొర్రెలను ఎంపిక చేసుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. గొర్రె పిల్లలు పుట్టిన తర్వాత కూడా తల్లులకు ఈ టానిక్కులు ఇవ్వడం ద్వారా పాల ఉత్పత్తి బాగా ఉండటం వల్ల పిల్లలు ఆరోగ్యంగా మరియు తొందరగా బరువు పెరిగి రైతుకు అధిక లాభాలు ఇస్తాయని తెలియజేశారు. టానిక్కులను గొర్రెల కాపురులకు ఉచితంగా పంపిణీ చేసినందుకు విర్ బ్యాక్ కంపెనీ వారికి గొర్రెల కాపర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. చూడి గొర్రెల శాస్త్రీయ యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు పొందవచ్చునని పశువైద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విర్భాక్ కంపెనీ ప్రతినిధి తిరుపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి కలిసి పనిచేద్దాం

**రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగరాలి**

**ప్రజలకు, నాయకులకు, కార్యాకర్తలకు అండగా ఉంటాం**

**గుత్తి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అదిష్టానం ఆదేశాలతో కర్నూలు జిల్లా నుండి అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం వచ్చిన గుమ్మనూరు కుటుంబాన్ని అతి తక్కువ కాలంలో ప్రజలు నమ్మి అశీర్వదించి గుంతకల్లు నియోజకవర్గంకు గుమ్మనూరు జయరాం ను ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలకు, నాయకులకు, కార్తకర్తలకు గుమ్మనూరు కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ కల్గిన పార్టీ అని అసత్య ప్రచారాలకు తావులేకుండా అందరూ కలసి పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్తూ రాభోయే సర్పంచ్ యంపిటిసి మునిసిపాలిటీ ఎన్నికల్లో విజయకేతనంతో టిడిపి జెండా ఎగరవేయాలని అయన అన్నారు. మండలంలో ఇంచార్జ్ అనే మాట లేదు నియోజకవర్గంలో సమస్య ఎదైనా ఎమ్మెల్యే జయరాం దృష్టికి తీసుకేళ్లి అయిన ద్వారా నే సమస్యలు పరిష్కారం చేసుకుందామన్నారు. గుమ్మనూరు కుటుంబాన్ని ఆదరించిన గుత్తి ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బర్ధివలి, టిడిపి సీనియర్ నాయకులు దిల్కాశీనా, జిలాన్ ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్ ప్రతాప్, చిన్న రెడ్డి యాదవ్, రంగస్వామి రెడ్డి యాదవ్ తిమ్మప్ప, మద్దిలేటి యంఆర్పియస్ నాయకురాలు సునీత, ఈరన్నతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం... మహాదానం



**గుత్తి, మేజర్ న్యూస్ :** అన్ని దానాల్లో కన్న అన్నదానం ఎంతో గొప్పదని గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అమ్మ శారదమ్మ, గుమ్మనూరు నారాయణ స్వామి సతీమణి త్రివేణి జ్ఞాపకార్థం తొండపాడు గ్రామానికి చెందిన అలయ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాధవ్ శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని గర్భవతులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు అన్నదానం చేయడం గొప్ప దానం అని వారిని అభినందించారు. గర్భిణీ లకు అన్నదానం చేయడంతో తల్లి, బిడ్డ కు పౌష్టికాహారం అందించడమన్నారు. ఇలా ప్రతి శుక్రవారం గర్భవతులకు ఉచితంగా అన్నదానం చేసేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదానం చేసిన రంగస్వామి రెడ్డి యాదవ్ ను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి టిడిపి మండల కన్వీనర్ బర్ధివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా, రమేష్, నాయకులు దిల్కాశీనా, ప్రతాప్, లాయర్ సోమశేఖర్, కోనంకి కృష్ణ, బండారు అనంద్, మస్తానప్ప, చిన్న రెడ్డి, యాదవ్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.